అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :22 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ శనివారం- 25 - అక్టోంబర్ - 2025

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం... ఈ నెల 27 నాటికి తుపాను



శనివారానికి వాయుగుండంగా మారే అవకాశం

సోమవారం నాటికి మరరింత బలపడి తుపానుగా రూపాంతరం

మత్స్యకారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్డీఎంఏ సూచన

తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయని వెల్లడి

## హెచ్1బీ వీసా ఫీజు పెంపు... ఆందోళన వ్యక్తం చేస్తున్న అమెరికాలోని భారత డాక్టర్లు




అమెరికాలో హెచ్1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచాలని ప్రతిపాదన

గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న భారత వైద్యుల్లో తీవ్ర ఆందోళన

ప్రస్తుత వీసాదారులకు ఇది వర్తించదని స్పష్టం చేసిన అమెరికా ప్రభుత్వం

భవిష్యత్తులో వైద్యుల సరఫరాపై ప్రభావం చూపుతుందని వైద్య సంఘాల ఆందోళన

అమెరికాలో ప్రతి ఐదుగురు వలస వైద్యుల్లో ఒకరు భారతీయుడే

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదు.. నిర్లక్ష్యమే కారణమని తేలితే కఠిన చర్యలు: సీఎం చంద్రబాబు



- కర్నూలు బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- మృతుల కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశాలు
- గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచన
- రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ బస్సుల ఫిట్‌నెస్‌పై తనిఖీలకు నిర్ణయం
- నిర్లక్ష్యమే కారణమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ యాజమాన్యాలకు హెచ్చరిక
- ప్రమాదానికి గురైన బస్సుపై పూర్తి నివేదిక కోరిన ముఖ్యమంత్రి

కర్నూలు సమీపంలో జరిగిన ప్రైవేట్ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై ఆయన శుక్రవారం ఉన్నతస్థాయి అధికారులతో

# ఏపీకి గూగుల్ రాక వెనుక
# 13 నెలల శ్రమ ఉంది

- పెట్టుబడిదారులకు మూడు ప్రధాన కారణాలు వివరించిన మంత్రి
- ప్రాజెక్టులు మీవి కావు.. మనవి అంటూ పెట్టుబడిదారులకు భరోసా
- గత 16 నెలల్లో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడి
- ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామన్న లోకేశ్
- నవంబర్‌లో విశాఖలో పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్.. హాజరు కావాలని ఆహ్వానం




ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర కృషి దాగి ఉందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ (ఏఐబీసీ), సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన మిగతా..2లో

## గూగుల్ సెంటర్‌పై క్రెడిట్ వార్.. రంగంలోకి దిగిన జగన్



- విశాఖ గూగుల్ ఏఐ డేటా సెంటర్‌పై స్పందించిన మాజీ సీఎం జగన్
- ప్రాజెక్టును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు ప్రకటన
- తమ హయాంలోనే అదానీ డేటా సెంటర్‌కు శంకుస్థాపన జరిగిందని వెల్లడి
- తానే తెచ్చినట్లు చంద్రబాబు ప్రచారం చేసుకోవడంపై తీవ్ర విమర్శ
- పర్యావరణానికి ముప్పు కలుగుతుందన్న వాదనలను తోసిపుచ్చిన జగన్

విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్‌పై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాజెక్టు ఘనత తమ ప్రభుత్వానిదేనని చెబుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మిగతా..2లో

## ట్రావెల్స్ ఓనర్లూ.. ఇకపై హత్య కేసులు పెడతాం: మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ వార్నింగ్



కర్నూలు బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్పందన

నిర్లక్ష్యంగా ఉంటే ట్రావెల్స్ యజమానులపై హత్య కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక

ఫిట్‌నెస్, ఇన్స్యూరెన్స్ లేని బస్సులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ

ప్రైవేట్ ట్రావెల్స్ యజమానుల నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికుల ప్రాణాలు పోతే, ఇకపై వారిపై హత్యా నేరం కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని మిగతా..2లో

# జూబ్లీహిల్స్ ప్రచారంలోకి రేవంత్, తాజా సర్వేతో అలర్ట్ - సీన్ ఛేంజ్..!!

- సీఎం రేవంత్ ఎక్కడా అతి విశ్వాసం.. అజాగ్రత్త లేకుండా పక్క ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లాలని మంత్రులకు సూచన
- సీఎం రేవంత్ స్వయంగా ఈ ఎన్నిక ప్రచారంలోకి దిగాలని డిసైడ్ అయ్యారు.
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పని చేస్తున్న పార్టీ నేతలతో సమావేశం
- ఒక్కో డివిజన్ కు ముగ్గురు మంత్రుల చొప్పున బాధ్యతలు అప్పగించేందుకు ప్రణాళికలు సిద్ధం
- కాంగ్రెస్ కు కౌంటర్ గా చేయాల్సిన ప్రచారం పైన దిశా నిర్దేశం



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మూడు ప్రధాన పార్టీల నేతలు ఇక్కడే మోహరించారు. కాంగ్రెస్ కు ఇక్కడ గెలుపు కీలకంగా మారుతోంది. బీఆర్ఎస్ సైతం ఈ ఎన్నికలో గెలుపే లక్ష్యంగా పని చేస్తోంది. గెలుపు పైన మూడు పార్టీల నేతలు పైకి ధీమా వ్యక్తం చేస్తున్నా.. మిగతా..2లో

## ఏపీలో ఘోర బస్సు ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి: కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ డిమాండ్



- కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది మృతి
- ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే డిమాండ్
- ఇది నిర్లక్ష్యం లేదా కుట్ర అయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేసిన శివకుమార్
- గతవారం ఇలాంటి ఘటనే జరిగినా చర్యలు తీసుకోలేదని ఆరోపణ

కర్నూలు సమీపంలో జరిగిన ఘోర బస్సు అగ్నిప్రమాదంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. 19 మంది ప్రయాణికులు సజీవదహనమైన ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## హైదరాబాద్ కు మహర్దశ.. 6 స్కై వాక్స్ కు రంగం సిద్ధం..

ఈ స్కై వాక్ ను నగర ప్రజలు అద్భుతంగా వినియోగించుకుంటున్నట్లు అధికారుల దృష్టికి

సర్వేలో హైదరాబాద్ లోని 23 రద్దీ ప్రాంతాల్లో స్కై వాక్స్ అవసరం అని నివేదించింది

హైదరాబాద్ మెట్రో డెవలప్ మెంట్ ఆథారిటీ కు ఆదేశాలు జారీ చేసింది

గ్రేటర్ హైదరాబాద్ లోని 6 రద్దీ ప్రాంతాల్లో 6 స్కై వాక్స్ ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది




హైదరాబాద్ : తెలంగాణ రాజధాని హైదరాబాద్ లో పట్టణ జనాభా రోజురోజుకూ పెరిగిపోతుంది. భాగ్యనగరంలో వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. ట్రాఫిక్ లోనే గంటల కొద్దీ వాహనాలు నిలిచిపోతున్నాయి. రోడ్లన్నీ రద్దీగా మారిపోతున్నాయి. దీంతో రోడ్డు పక్కన నడిచే పాద చారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి.



## ప్రజలు కోరుకుంటే కొత్త పార్టీ పెడతా : కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ ఏర్పాటుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఆకాంక్షిస్తే, వారి కోరిక మేరకు తాను తప్పకుండా రాజకీయ పార్టీని స్థాపిస్తానని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు తాను చేపట్టనున్న 'జాగృతి జనం బాట' యాత్రకు ముందు ఆమె ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో మిగతా..2లో

## కర్నూలులో కాలిపోయిన కావేరీ బస్సు... రిజిస్ట్రేషన్, ఫిట్ నెస్ డీటెయిల్స్ ఇవిగో!

- డామన్ అండ్ దయ్యూ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న బస్సు
- అన్ని అనుమతులు కలిగి ఉన్న వేమూరీ కావేరీ ట్రావెల్స్ బస్సు
- 43 సీట్ల సీటింగ్ పర్మిషన్ తీసుకుని స్లీపర్‌గా మార్చిన యాజమాన్యం
- బస్సు ఫిట్‌గానే ఉందన్న రవాణా శాఖ



ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా ఉల్లిందకొండ సమీపంలో హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళు తున్న వేమూరి కావేరీ ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగడంతో 19 మంది దుర్మ రణం చెందగా, పలువురు గాయ పడ్డారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం...
# ఈ నెల 27 నాటికి తుపాను

ఆగ్నేయ బంగాళాఖాతంలో కొత్తగా మరో అల్పపీడనం ఏర్పడింది. ఇది వేగంగా బలపడుతోందని, రానున్న 72 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. శుక్రవారం ఉదయం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉన్న ఈ అల్పపీడనం, పశ్చిమ-వాయవ్య దిశగా నెమ్మదిగా కదులుతోంది. ఇది మరింత బలపడి అక్టోబర్ 25 (శనివారం) నాటికి వాయుగుండంగా, అక్టోబర్ 26 (ఆదివారం) నాటికి తీవ్ర వాయుగుండంగా మారనుందని ఐఎండీ తెలిపింది. అక్టోబర్ 27 (సోమవారం) ఉదయానికి నైరుతి, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో ఇది తుపానుగా రూపాంతరం చెందే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఈ తుపాను ప్రభావంపై ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (%ూ్రాణహిూ%) ఎండీ ప్రఖర్ జైన్ కీలక వివరాలు వెల్లడించారు. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో శుక్ర, శనివారాల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఆదివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు, సోమవారం అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని సూచించారు. తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉన్నందున మత్స్యకారులు ఎట్టిపరిస్థితుల్లోనూ సముద్రంలోకి వేటకు వెళ్లరాదని అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ప్రజలు ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ సూచనలను పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని కోరారు.

## హెచ్1బీ వీసా ఫీజు పెంపు...
## ఆందోళన వ్యక్తం చేస్తున్న అమెరికాలోని భారత డాక్టర్లు

అమెరికాలో నైపుణ్యం కలిగిన ఉద్యోగులకు ఇచ్చే %ఎ-1దీ% వీసా ఫీజును కొత్త దరఖాస్తుదారులకు లక్ష డాలర్లకు (సుమారు రూ. 83 లక్షలు) పెంచాలన్న ట్రంప్ సర్కార్ ప్రతిపాదన అక్కడి భారత వైద్యుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించింది. ముఖ్యంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో సేవలందిస్తున్న వేలాది మంది వైద్యులు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు. అయితే, ఇప్పటికే జారీ చేసిన వీసాలకు ఈ పెంపు వర్తించదని ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంతో ప్రస్తుతానికి కొంత ఉపశమనం లభించినా, భవిష్యత్తులో భారత వైద్యుల రాకపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్య సంఘాలు హెచ్చరిస్తున్నాయి. అమెరికాలోని అర్కాన్సాస్ రాష్ట్రంలో బేట్స్‌విల్లే అనే చిన్న పట్టణంలో డాక్టర్ మహేశ్ అనంత ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్‌గా పనిచేస్తున్నారు. చుట్టుపక్కల కొన్ని గంటల ప్రయాణం వరకు మరో పెద్ద వైద్య సదుపాయం లేకపోవడంతో, ఆ ప్రాంత ప్రజలు వైద్యం కోసం ఆయనపైనే ఆధారపడతారు. "ప్రజలు ప్రతి చిన్న విషయానికీ మా వద్దకే వస్తారు. ఇక్కడ మేమే వారికి ఆధారం" అని మద్రాస్ మెడికల్ కాలేజీ గోల్డ్ మెడలిస్ట్ అయిన డాక్టర్ అనంత తెలిపారు. ఆయన లాంటి వేలాది మంది భారతీయ వైద్యులు అమెరికాలోని మారుమూల ప్రాంతాల్లో సేవలందిస్తూ అక్కడి ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అమెరికాలో వైద్య సేవలు అందిస్తున్న వారిలో 25% విదేశాల్లో శిక్షణ పొందినవారే. వీరిలో 64% మంది అమెరికన్ గ్రాడ్యుయేట్లు పనిచేయడానికి ఇష్టపడని గ్రామీణ ప్రాంతాల్లోనే సేవలందిస్తున్నారు. వీరిలో చాలామంది %ఎ-1దీ% వీసాలపై పనిచేస్తూ గ్రీన్ కార్డు కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో, వీసా ఫీజుల పెంపు ప్రతిపాదన దాదాపు 50,000 మంది భారత వైద్యులను ఆందోళనలకు గురిచేసింది.ఈ ప్రతిపాదనపై తీవ్ర వ్యతిరేకత రావడంతో, "వైద్యులు, మెడికల్ రెసిడెంట్ల వంటి వారికి మినహాయింపులు ఉండవచ్చు" అని వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇప్పటికే వీసా ఉన్నవారికి ఈ నిబంధన వర్తించదని అధికారులు ప్రకటించినా, భవిష్యత్తులో కొత్తగా వైద్యులను నియమించుకునే గ్రామీణ ఆసుపత్రులపై ఇది పెను భారం మోపుతుందని అమెరికన్ మెడికల్ అసోసియేషన్ (%ూహిూ%) ఆందోళన వ్యక్తం చేసింది. "ఈ ఫీజు పెంపు గ్రామీణ ఆసుపత్రులను దెబ్బతీస్తుందని ఆరోగ్య సంస్థలు మాతో చెబుతున్నాయి" అని %ూహిూ% అధ్యక్షుడు, భారత సంతతికి చెందిన డాక్టర్ బాబీ ముక్కామల అన్నారు. అమెరికాలోని ప్రతి ఐదుగురు వలస వైద్యుల్లో ఒకరు భారతీయుడే కావడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్యను అభ్యసించిన డాక్టర్ రాకేశ్ కనిపాకం, అలబామాలోని మారుమూల ప్రాంతాల్లో కిడ్నీ రోగులకు చికిత్స అందించడానికి ప్రతి వారం వందల మైళ్లు ప్రయాణిస్తుంటారు. ఆయన వంటి ఎందరో వైద్యుల సేవలకు ఈ కొత్త నిబంధనలు ఆటంకం కలిగించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2034 నాటికి అమెరికాలో 1,24,000 మంది వైద్యుల కొరత ఏర్పడుతుందని అంచనా. ఇలాంటి సమయంలో విదేశీ వైద్యులను నిరుత్సాహపరిచేలా ఫీజులు పెంచడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ మరింత క్లిష్టంగా మారుతుందని వైద్య వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఈ ఫీజు పెంపు నుంచి వైద్య నిపుణులకు పూర్తి మినహాయింపు ఇవ్వాలని, లేకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని %ూహిూ% డిమాండ్ చేస్తోంది.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదు..
## నిర్లక్ష్యమే కారణమని తేలితే కఠిన చర్యలు: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశంలో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం, తక్షణమే సహాయక చర్యలు ముమ్మరం చేయాలని, సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదంలో మరణించిన వారి వివరాలను వెంటనే గుర్తించి, వారి కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన, నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని వైద్యారోగ్య శాఖకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ ప్రమాదం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లోనూ బస్సుల సాంకేతిక పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ట్రావెల్స్ యాజమాన్యాలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని విచారణలో తేలితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల భద్రతకే తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని పునరుద్ఘాటించారు. ప్రమాదానికి గురైన బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వంటి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులను కోరారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని వీలైనంత త్వరగా అందిస్తామని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. అధికారులు ఇప్పటికే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారని వివరించారు. రాష్ట్ర ప్రజల ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

## గూగుల్ సెంటర్‌పై క్రెడిట్ వార్.. రంగంలోకి దిగిన జగన్

మొదటి పేజీ తరువాయి

దీనిపై అనవసర ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. గురువారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన జగన్ ఈ ప్రాజెక్టుకు తమ ప్రభుత్వ హయాంలోనే పునాది పడిందని గుర్తుచేశారు. "2023 మే 3వ తేదీన విశాఖలో అదానీ డేటా సెంటర్‌కు మేమే శంకుస్థాపన చేశాం. సింగపూర్ నుంచి సబ్-సీ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుకు కూడా అప్పుడే శ్రీకారం చుట్టాం. అదానీ గ్రూప్ డేటా సెంటర్‌ను నిర్మించాకే గూగుల్ ఇక్కడికి వస్తుంది" అని ఆయన వివరించారు. రాబోయేది ఏఐ యుగమని, ఇలాంటి సమయంలో రాష్ట్రానికి డేటా సెంటర్లు రావడం ఎంతో మంచి పరిణామమని జగన్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టు వల్ల రాష్ట్రంలో ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందుతుందని, దీనిని తాము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని తెలిపారు. డేటా సెంటర్ వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందంటూ వస్తున్న విమర్శలను ఆయన తోసిపుచ్చారు. తమ ప్రభుత్వం గూగుల్ డేటా సెంటర్‌ను ఎప్పుడూ వ్యతిరేకించలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ విమర్శలు గుప్పించారు. "ఈ ప్రాజెక్టును తానే తెచ్చినట్లు చంద్రబాబు చెప్పుకోవడం సరికాదు. ఈ ప్రాజెక్టులో కీలక పాత్ర పోషిస్తున్న అదానీ గ్రూపునకు ఆయన కనీసం కృతజ్ఞతలు కూడా చెప్పలేదు" అని జగన్ ఆరోపించారు.

## ట్రావెల్స్ ఓనర్లూ.. ఇకపై హత్య కేసులు పెడతాం
## : మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి పేజీ తరువాయి



తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ప్రయాణికుల జీవితాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఇటీవల జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో ఆయన ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు.కర్నూలులో జరిగిన దురదృష్టకర ఘటనపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బస్సుల ఫిట్‌నెస్, ఇన్స్యూరెన్స్, స్పీడ్ నిబంధనల విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, వాటిని కచ్చితంగా పాటించాలని యజమానులను ఆదేశించారు. రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తే, తమను వేధిస్తున్నారని కొందరు యజమానులు ఆరోపిస్తున్నారని, ఆ కారణంగానే ఇలాంటి ప్రమాదాలు జరిగి నప్పుడు సరైన వివరాలు కూడా లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురైన బస్సు ఒడిశాలో రిజిస్ట్రేషన్ అయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.రాష్ట్రంలో బస్సు ప్రమా దాల నివారణకు పటిష్ఠమైన చర్యలు తీసుకోబోతున్నట్లు పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రైవేట్ బస్సుల మితి మీరిన వేగాన్ని నియంత్రించేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అంతే కాకుండా, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రవాణా శాఖ మంత్రులతో త్వరలో సమావేశమై, అంత ర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో భద్రతా ప్రమాణాలపై చర్చిస్తామని ఆయన తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ వ్యవస్థను నియం త్రించి, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# ఏపీకి గూగుల్ రాక వెనుక 13 నెలల శ్రమ ఉంది

మొదటి పేజీ తరువాయి



పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఏపీని పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎందుకు ఎంచుకోవాలో వివరించారు.

పెట్టుబడులకు మూడు ప్రధాన కారణాలు

ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి మూడు ముఖ్య కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. "మొదటిది, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రూపంలో అనుభవజ్ఞుడైన, దార్శనిక నాయకత్వం ఉంది. భారీ ప్రాజెక్టులను ఎలా తీసుకురావాలో ఆయనకు బాగా తెలుసు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా మెండుగా ఉంది. రెండో కారణం, మేం ఒక స్టార్టప్ స్టేట్ మాదిరిగా దృఢ సంకల్పంతో పనిచేస్తాం. ఒకసారి మాతో చేతులు కలిపితే అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రాజెక్టు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తాం. నిర్దేశించిన సమయం కంటే ముందే పూర్తిచేయడమే మా లక్ష్యం. మూడోది, మాది జాతీయ దృక్పథం ఉన్న ప్రాంతీయ పార్టీ. దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూనే, రాష్ట్రానికి మేలు చేకూర్చేలా జాతీయ విధానాలను ప్రభావితం చేస్తాం" అని వివరించారు.

గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ ఉదాహరణలు

గూగుల్ ప్రాజెక్టు కోసం తాము పడిన శ్రమను లోకేశ్ గుర్తుచేశారు. "గూగుల్ డేటా హబ్ వెనుక 13 నెలల నిరంతర శ్రమ ఉంది. నేను స్వయంగా వారిని ప్రాజెక్టు స్థలానికి తీసుకెళ్లాను. వారి కార్యాలయానికి వెళ్లి ఏపీని ఎందుకు ఎంచుకోవాలో వివరించాను. వారు కోరిన విధానపరమైన మార్పుల కోసం ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్విని వైష్ణవ్‌లతో మాట్లాడి మార్పులు చేయించాం" అని తెలిపారు. కేవలం ఒక జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ అయిన ఆర్సెలర్ మిట్టల్ ప్రాజెక్టును ఏపీకి తీసుకొచ్చామని, నవంబర్‌లో దీనికి శంకుస్థాపన చేయనున్నామని చెప్పారు.

16 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

గత 16 నెలల్లో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని లోకేశ్ స్పష్టం చేశారు. "ప్రస్తుతం 180 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లడమే మా లక్ష్యం. ఆటోమోటివ్, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ సహా 15 రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాం. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ రెండో స్థానంలో ఉంది, త్వరలోనే మొదటి స్థానానికి చేరుకుంటాం" అని ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు హాజరై, రాష్ట్రంలోని అవకాశాలను పరిశీలించాలని పెట్టుబడిదారులను ఆయన ఆహ్వానించారు.

# జూబ్లీహిల్స్ ప్రచారంలోకి రేవంత్, తాజా సర్వేతో అలర్ట్ - సీన్ ఛేంజ్..!!

మొదటి పేజీ తరువాయి



సర్వే నివేదికలు మాత్రం గుబులు పుట్టిస్తున్నాయి. దీంతో, సీఎం రేవంత్ స్వయంగా ఈ ఎన్నిక ప్రచారంలోకి దిగాలని డిసైడ్ అయ్యారు. మంత్రులకు బాధ్యతలు కేటాయిస్తున్నారు. కాగా, జూబ్లీహిల్స్ లో మారుతున్న లెక్కలు ఫలితం పై ఉత్కంఠ పెంచుతున్నాయి. జూబ్లీహిల్స్ లో గెలుపు ఇప్పుడు సీఎం రేవంత్ కు ప్రతిష్ఠాత్మకంగా మారింది. అభ్యర్థి విషయంలో రేవంత్ ఏరి కోరి ఎంపిక చేయటంతో పాటుగా.. పార్టీ నాయకత్వం.. ఎంఐఎంను ఒప్పించారు. ఇక, ఇప్పుడు గెలుపు కోసం కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఇందు కోసం మంత్రులతో ప్రత్యేకంగా భేటీకి నిర్ణయించారు. (శనివారం) సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లనున్నారు. అక్కడ ఏఐసీసీ ఆఫీసులో జరిగే పార్టీ సమావేశంలో పాల్గొంటారు. వచ్చిన తరువాత మంత్రులు.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పని చేస్తున్న పార్టీ నేతలతో సమావేశం కానున్నారు. తాజా సర్వే నివేదికల గురించి సీఎం వివరించే అవకాశం ఉంది. అదే విధంగా బీఆర్ఎస్, బీజేపీ వ్యూహాలకు ధీటుగా ఎలా ప్రచారం ముమ్మరం చేయాలనేది రేవంత్ డిసైడ్ చేయనున్నారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులకు సీఎం రేవంత్ జూబ్లీహిల్స్ ప్రచార బాధ్యతలను అప్పగించారు. ఇప్పుడు ఒక్కో డివిజన్ కు ముగ్గురు మంత్రుల చొప్పున బాధ్యతలు అప్పగించేందుకు ప్రణాళికలు సిద్దం చేసారు. అదే విధంగా ప్రతీ ఇంటికి ప్రచారానికి వెళ్లేలా కార్యాచరణ ఖరారు చేసారు. ఇక, ప్రచారం చివరి మూడు రోజులు రేవంత్ రోడ్ షోలు.. సభల్లో పాల్గొనేలా ప్లాన్ సిద్దం చేస్తున్నారు. తాజాగా మాజీ సీఎం కేసీఆర్ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపు ఖాయమని పార్టీ నేతల సమావేశంలో ధీమా వ్యక్తం చేసారు. కాంగ్రెస్ కు కౌంటర్ గా చేయాల్సిన ప్రచారం పైన దిశా నిర్దేశం చేసారు. అటు బీజేపీ సైతం ముఖ్య నేతలను ప్రచారంలోకి దించేలా ఆలోచన చేస్తోంది. దీంతో.. తాజాగా వచ్చిన సర్వే నివేదికలతో.. సీఎం రేవంత్ ఎక్కడా అతి విశ్వాసం.. అజాగ్రత్త లేకుండా పక్క ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్లాలని మంత్రులకు సూచిస్తున్నారు. ఈ మేరకు మంత్రులతో జరిగే భేటీలో జూబ్లీహిల్స్ ప్రచారం.. బాధ్యతల పైన రేవంత్ స్పష్టత ఇవ్వనున్నారు.

# హైదరాబాద్ కు మహార్దశ..
# 6 స్కై వాక్స్ కు రంగం సిద్ధం..

మొదటి పేజీ తరువాయి

ఇక రద్దీ ప్రాంతాల్లో అయితే అడుగు తీసి అడుగు వేయడం నరకంగా మారుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్ లోని రద్దీ ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో పాద చారులు, మహిళలు, చిన్నారులు సులువుగా నడుచుకుంటూ వెళ్లేందుకు స్కై వాక్స్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. గ్రేటర్ హైదరాబాద్ లోని 6 రద్దీ ప్రాంతాల్లో 6 స్కై వాక్స్ ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విధానం ద్వారా ట్రాఫిక్ ను తగ్గించడంతో పాటు రద్దీ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలను కూడా నివారించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో నగరంలోని అఫ్జల్ గంజ్, మదీనా, లక్డీ-కా-పూల్, బీహెచ్ఈఎల్, జేఎన్టీయూ, మియాపూర్ టీ- జంక్షన్ లో స్కై వాక్స్ ను నిర్మించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు ప్రణాళికలు రూపొందించాలని హైదరాబాద్ మెట్రో డెవలప్ మెంట్ ఆథారిటీ కు ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ లోని ఈ ఆరు ప్రాంతాలు నిత్యం రద్దీగా ఉంటున్నట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. ఈ ప్రాంతాల్లో పాద చారులు రద్దీ రోడ్లపై నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు తేల్చారు. ఇదే ప్రాంతాల్లో ట్రాఫిక్, రద్దీ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించారు. అందువల్ల ఈ ప్రాంతాల్లో స్కై వాక్స్ నిర్మిస్తే పాద చారులు సులభంగా రోడ్డు దాటడం ఉంటుందని రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఉప్పల్ స్కై వాక్.. కు విశేష స్పందన వచ్చింది. ఈ స్కై వాక్ ను నగర ప్రజలు అద్భుతంగా వినియోగించుకుంటున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఇక మెహదీపట్నం వద్ద కూడా ఓ స్కై వాక్ ను నిర్మిస్తున్నారు. అలాగే సికింద్రాబాద్ లోని రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, మెట్రో స్టేషన్ కు కలుపుతూ మరొక స్కై వాక్ నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు చేస్తున్నారు. మరోవైపు లీ అసోసియేట్స్ ఇటీవల నిర్వహించిన సర్వేలో హైదరాబాద్ లోని 23 రద్దీ ప్రాంతాల్లో స్కై వాక్స్ అవసరం అని నివేదించింది. ఈ క్రమంలో తొలుత ఈ ఆరు ప్రాంతాల్లో స్కై వాక్స్ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది.

## ప్రజలు కోరుకుంటే కొత్త పార్టీ పెడతా : కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

ఆసక్తిని రేకెత్తిస్తోంది.నిన్న యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. ఈ నెల 25వ తేదీ నుంచి నిజామాబాద్ జిల్లా కేంద్రంగా 'జాగృతి జనం బాట' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర నాలుగు నెలల పాటు రాష్ట్రం లోని 33 జిల్లాల్లో కొనసాగుతుందని వివరించారు. ప్రతి జిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు విద్యా వంతులు, రైతులు, కూలీలు, విద్యార్థులు, మహిళలు, యువతతో సమావేశమై వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటానని పేర్కొన్నారు. యాత్ర విజయవంతం కావాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు. మరో వైపు, రాష్ట్రంలో గ్రూప్-1 నియామకాలపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా నియామకాలు చేపట్టడం వల్ల తెలంగాణ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ జరపాలని కోరుతూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌కు గురువారం లేఖ రాసినట్లు వెల్లడించారు. అదేవిధంగా, విలేజ్ ఆర్గనైజర్ అసిస్టెంట్ (వీవోఏ) ల హక్కుల కోసం తాను పోరాడతానని కవిత భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద వీవోఏల సంఘం నిర్వహించిన మహాధర్నాకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మద్దతు తెలిపారు. ఎన్నికల హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వీవోఏల వేతనాన్ని రూ.26 వేలకు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. వారి హక్కుల సాధన కోసం లాఠీ దెబ్బలు తినడానికైనా తాను సిద్ధంగా ఉన్నానని ఆమె అన్నారు.

## ఏపీలో ఘోర బస్సు ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ
## జరిపించాలి: కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ డిమాండ్

మొదటి పేజీ తరువాయి



దీని వెనుక కుట్ర లేదా నిర్లక్ష్యం ఉండొచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.బెంగళూరులోని విధానసౌధలో విలేకరులతో మాట్లాడిన డీకే శివకుమార్, ఈ ఘటనపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "గతవారం కూడా బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళుతున్న ఓ ప్రైవేట్ బస్సు ఆంధ్రప్రదేశ్ పరిధిలోనే దగ్ధమైంది. నేను ఇటీవల రాయచూర్‌కు వెళ్లినప్పుడు, అక్కడి ప్రజలు నాకు ఆ వీడియో చూపించారు. ఆ బస్సులో మంటలు రాగానే మా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఒకరు డ్రైవర్‌ను పట్టుకుని గట్టిగా అరిచి హెచ్చరించడంతో ప్రయాణికులందరూ వెంటనే కిందికి దిగిపోయారు. ఆ బస్సులో సుమారు 20 మంది వైద్య విద్యార్థులు ఉన్నారు. అదృష్టవశాత్తు, స్వల్ప గాయాలతో అందరూ సురక్షితంగా బయటపడ్డారు. వారి ల్యాప్‌టాప్‌లు మాత్రం కాలిపోయాయి" అని ఆయన గుర్తుచేశారు. అంత పెద్ద ఘటన జరిగినా అధికారులు ఎలాంటి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోలేదని, పోలీసులు కూడా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. తాజా ప్రమాదానికి గురైన బస్సు ఆపరేటర్ బెంగళూరుకు చెందిన వ్యక్తి కావడంతో, ఈ విషయంపై దృష్టి పెట్టాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి, హోం మంత్రి జి.పరమేశ్వరను ఆదేశించినట్లు శివకుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తాజా దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో, ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వేణు ఆ భయానక క్షణాలను గుర్తుచేసుకున్నారు. "నేను, మరికొంతమంది ప్రయాణికులు ఎమర్జెన్సీ డోర్ అద్దాన్ని పగలగొట్టి బయటకు దూకేశాం. కానీ, మా కళ్లెదుటే ఎంతోమంది మంటల్లో చిక్కుకుని చనిపోతుంటే ఏమీ చేయలేక నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయాం" అని ఆవేదన వ్యక్తం చేశారు. సోదరిని చూసి తిరిగి బెంగళూరు వస్తుండగా %వా%-13 సీటులో ప్రయాణిస్తున్నానని వేణు తెలిపారు. "తెల్లవారుజామున 3 గంటలకు బస్సు ఆగింది. మళ్లీ కదలడం మొదలైన కాసేపటికే ఒక్కసారిగా మంటలు చుట్టుముట్టాయి. ఊపిరి ఆడలేదు. ఓ ప్రయాణికుడు తన చేతితో అద్దాన్ని పగలగొట్టాడు. అతనికి గాయమైనా, సుమారు 15 మంది బయటకు రావడానికి సాయం చేశాడు. బస్సు మొదట ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి, ఆ తర్వాత మంటల్లో చిక్కుకుంది. ఐదు మీటర్ల దూరంలో నిలబడి తోటి ప్రయాణికులు కాలిపోవడాన్ని చూడాల్సి వచ్చింది. గంట తర్వాత మరో బస్సులో బెంగళూరు చేరుకున్నాను" అని వేణు వివరించారు.

# కర్నూలులో కాలిపోయిన కావేరీ బస్సు... రిజిస్ట్రేషన్, ఫిట్ నెస్ డీటెయిల్స్ ఇవిగో!

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదంపై విచారణ కొనసాగుతుండగా, కాలిపోయిన కావేరీ బస్సుకు సంబంధించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి.మీడియా కథనాల ప్రకారం, ప్రమాదానికి గురైన బస్సు తొలుత డామన్ డయ్యూ (డీడీ01ఎన్9490)లో రిజిస్టర్ చేయబడింది. ఒడిశాలోని రాయగఢ్ జిల్లాకు చెందిన ప్రైవేటు ఆపరేటర్ వేమూరి కావేరీ ట్రావెల్స్ పేరుతో ఆగస్టు 2018లో డామన్ డయ్యులో దీనిని రిజిస్టర్ చేశారు. యజమాని వేమూరి వినోద్ కుమార్ రాయగఢ్‌లోని సాయిలక్ష్మి నగర్ చిరునామాతో ఈ బస్సును రిజిస్టర్ చేయించినట్లు సమాచారం. ఆ తరువాత, ఈ వాహనం రిజిస్ట్రేషన్ రాయగఢ్ ప్రాంతీయ రవాణా కార్యాలయానికి బదిలీ చేయబడింది. ఒడిశా రవాణా శాఖ 2025 మే 1న బేస్ టూరిస్ట్ పర్మిట్‌ను జారీ చేసింది. ఇది ఏప్రిల్ 2030 వరకు చెల్లుబాటు అవుతుంది. అలాగే, రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ (ఎంవోఆర్టీహెచ్) నుండి ఆలిండియా టూరిస్ట్ పర్మిట్‌ను ఆగస్టు 2025లో మంజూరు చేయగా, ఇది జూలై 2026 వరకు చెల్లుబాటులో ఉంటుంది. ఒడిశాలోని రాయగఢ్‌లో బస్సు ఆల్ట్రేషన్ మరియు ఫిట్‌నెస్ పూర్తయ్యాయి. ఆల్ట్రేషన్‌లో భాగంగా, రాయగఢ్ అధికారులు సీటింగ్ అనుమతులు జారీ చేశారు. వేమూరి కావేరీ ట్రావెల్స్ బస్సు 43 సీట్ల సామర్థ్యంతో సీటింగ్ పర్మిషన్ తీసుకుని, ఆ తరువాత దానిని స్లీపర్‌గా మార్చారు. వోల్వో మల్టీ-యాక్సెల్ స్లీపర్



కోచ్ అయిన ఈ బస్సుకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయి. డామన్ అండ్ డయ్యులోని సిల్వస్సాలో జారీ చేసిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్, 2027 మార్చి 31 వరకు చెల్లుబాటు అవుతుంది. న్యూ ఇండియా అస్యూరెన్స్ బీమా 2026 ఏప్రిల్ 20 వరకు చెల్లుబాటులో ఉంది. అంతేకాకుండా, రహదారి పన్ను కూడా 2026 మార్చి 31 వరకు చెల్లించబడి ఉంది. అయితే, ప్రమాదానికి గురైన ఈ బస్సుపై తెలంగాణ రాష్ట్రంలో 16 చలాన్లు ఉన్నట్లు గుర్తించారు. వాటి విలువ రూ. 23,120 వరకు పెండింగ్‌లో ఉంది. 2024 జనవరి 27 నుంచి 2025 అక్టోబర్ 9 వరకు ఈ బస్సు 16 సార్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో 9 సార్లు నో ఎంట్రీ జోన్‌లోకి వెళ్ళిన సందర్భాలు కూడా ఉన్నాయి.

**బస్సు ఫిట్‌గానే ఉందన్న రవాణా శాఖ**

ఈ బస్సు ఫిట్‌గానే ఉందని, ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడం వల్లే బస్సులో మంటలు చెలరేగాయని ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ వెల్లడించింది. కావేరీ ట్రావెల్స్ పేరిట రిజిస్ట్రేషన్ చేసి బస్సు నడుపుతున్నట్లు తెలిపింది. 2018లో డామన్ డయ్యులో రిజిస్ట్రేషన్ చేశారని, 2030 ఏప్రిల్ 30 వరకు టూరిస్ట్ పర్మిట్ జారీ అయినట్లు వెల్లడించింది. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, దర్యాప్తు నివేదిక మేరకు భవిష్యత్తులో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ పేర్కొంది.

# సంపాదకీయం

## కాంగ్రెస్‌లో కోవర్టులు కొత్త వాస్తవమా?

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన సరిగా పనిచేయడం లేదని నలుగురైదుగురు కాంగ్రెస్ నేతలు తరుచూ ఢిల్లీ వచ్చి సోనియాగాంధీకి ఫిర్యాదు చేస్తూ ఉండేవారు. అప్పుడు ఢిల్లీలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉండేది కనుక పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఆమెను కలుసుకునేందుకు నేతలు క్యూలు కట్టేవారు. ఒక రోజు సోనియాగాంధీ లోక్ సభలోనే ఒక వర్కింగ్ కమిటీ సభ్యుడితో మాట్లాడుతూ 'ఇదేమిటి? వైఎస్‌పై ఎప్పుడూ ఏవో ఫిర్యాదులు వస్తున్నాయి' అని అడిగారు. 'మేడమ్, మీ పక్కన మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీ, శరద్ పవార్, లాలూ ప్రసాద్ యాదవ్, చిదంబరం, నేనూ కూర్చున్నాం. మన్మోహన్ సింగ్ ఎప్పుడూ ఎన్నికల్లో నెగ్గలేదు. చిదంబరం ఎంపీగా ఉన్న తమిళనాడులో కాంగ్రెస్ ఎప్పుడూ అధికారంలోకి రాలేదు. శరద్ పవార్, లాలూ ప్రసాద్ యాదవ్ మన పార్టీ కాదు. ప్రణబ్ ముఖర్జీ నాలాగే మొదటి సారి ఎన్నికల్లో గెలిచారు. మీరు యూపీ నుంచి గెలిచారు కాని యూపీలో మన పార్టీ లేదు. పార్టీ పెద్దలు ప్రాతినిధ్యం వహిస్తున్న అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతే, మరి కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకువచ్చిన వైఎస్ మీద ఫిర్యాదులు వస్తే ఆయన అధికారం ఎలా చలాయించాలో మనం చెప్పగలమా..' అని ఆయన జవాబిచ్చారు. అందుకు సోనియా నిజమే.. అని నవ్వుతూ అంగీకరించారు. మరునాడు సెంట్రల్ హాలు గుండా వెళుతుండగా ఒక మాజీ ఎంపీ ఆమె వెంటపడి వైఎస్‌పై ఏవో ఫిర్యాదులు చేయబోతే గట్టిగా మందలించారు. 'మీకు ఇదే పనా?' అని అడిగారు. దీనితో ఆయన ఖంగుతిని వెళ్లిపోయారు. మొదట్లో వైఎస్ మాటిమాటికీ ఢిల్లీ వచ్చి రాష్ట్ర పరిణామాల గురించి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చేది. ఎవరు ఏ లేఖలు రాసినా, ఫిర్యాదులు చేసినా ఆయనను పిలిపించేవారు. కాని ఆయన క్రమంగా తనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నవారిపై పై చేయి సాధించారు. వారి ఎత్తులకు పై ఎత్తు వేసేవారు. అధిష్ఠానం వద్ద తన నిర్ణయాల గురించి గట్టిగా వాదించేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును బలంగా వ్యతిరేకించేవారు. ఒక సందర్భంలో తాను రాజీనామా చేసి బెంగళూరు వెళిపోతానని చెప్పినట్లు సమాచారం. తొలి రోజుల్లో తాను అంతరాత్మగా వ్యవహరించే కేవీపీ రామచందర్‌రావుకు రాజ్యసభ టికెట్ ఇప్పించుకోలేకపోయారు. కాని క్రమంగా అధిష్ఠానంపై పట్టు సాధించిన తర్వాత కేవీపీకి టికెట్ ఇవ్వాల్సి వచ్చింది. తన వర్గీయులకే ఎమ్మెల్యే టిక్కెట్లు ఇప్పించుకోగలిగిన శక్తి ఆయన సంపాదించారు. కాంగ్రెస్ రాజకీయాలు అప్పటికీ ఇప్పటికీ ఏమైనా మారాయా? అధిష్ఠానం విన్నా, వినకపోయినా ఇప్పటికీ ఢిల్లీ వచ్చి నేతల్ని కలుసుకుని ఫిర్యాదులు చేసేవారు మాత్రం మారలేదు. సోనియాగాంధీ పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌ఛార్జిల నివేదికలకు ఎక్కువ విలువ ఇచ్చేవారు. వారు మేనేజ్ అవుతున్నారంటే మార్చేసేవారు. కాంగ్రెస్ దాదాపు అన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నప్పుడు ఢిల్లీలో నిరంతరం అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ నేతల హడావిడి ఎక్కువగా ఉండేది. ప్రతి పార్టీ ప్రధాన కార్యదర్శి చుట్టూ రాష్ట్రాల నేతలు తిరిగేవారు. టికెట్ కోసం ఢిల్లీలో నేతల చుట్టూ ఎలా తిరగాల్సి వచ్చేదో ఇటీవల మాజీ కాంగ్రెస్ నేత గల్లా అరుణకుమారి తన ఆత్మకథలో రాశారు. ఒక నాయకుడు తానిచ్చిన కాగితాలు క్రింద విసిరికొట్టారని చెప్పారు. రాష్ట్ర సీనియర్ నేతల అంతర్గత రాజకీయాలు తన పుస్తకంలో స్పష్టంగా వివరించారు. కాంగ్రెస్ వివిధ రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన తర్వాత కూడా కాంగ్రెస్ ఢిల్లీ నాయకత్వం పనిచేసే తీరు మాత్రం మారలేదు. కాంగ్రెస్ కూడా ఇప్పటి బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకున్నట్లే లాగే వివిధ రాష్ట్రాల్లో తామే అధికారంలో ఉండాలని కోరుకునేది. 'బండి ముందుకు సాగాలంటే రెండు ఎద్దులు ఉండాలి. ఆ విధంగా కాక ఒకటి ఎద్దు, మరొకటి ఒంటె, గాడిద, కంచర గాడిదో అయితే బండి ముందుకు సాగదు..' అని రాజీవ్ గాంధీ స్వయంగా చెప్పారు. ఇటీవల రాహుల్‌గాంధీ గుజరాత్‌లో కాంగ్రెస్ ముఖ్యనాయకులతో సమావేశమైన తర్వాత తమ పార్టీలో సగం మంది నాయకులకు పైగా బీజేపీకి కోవర్టులుగా పనిచేస్తున్నారని చెప్పారు. అయితే రాహుల్‌గాంధీ చెప్పిందేమీ కొత్త విషయం కాదు. కాంగ్రెస్ పార్టీలో కోవర్టు సంస్కృతి ఎప్పటి నుంచో ఉన్నది. అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ నేతలు తమ పనులకోసం అధికారంలో ఉన్న తమ ప్రత్యర్థి పార్టీతో అంటకాగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణలో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కొందరు కాంగ్రెస్ నేతలు ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొన్నారు. దిగ్విజయ్‌సింగ్ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న కాలంలో మధ్యప్రదేశ్‌లో చాలా మంది కాంగ్రెస్ నేతలు, ఆయన సోదరుడితో సహా బీజేపీలో చేరారు. 'ఇదేమిటి సార్..' అని అడిగినప్పుడు 'మరి వారంతా ఎలా బతకాలి? అధికారంలో లేనప్పుడు అధికారంలో ఉన్న పార్టీ నేతలతో చేతులు కలపడం అనేది మామూలే. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయంటే ఒక విజిల్ వేస్తే వారంతా మళ్లీ మా పార్టీలోకి వస్తారు చూడండి..' అని నవ్వారు. ఆయన చెప్పిన విధంగా అయిదేళ్ల తర్వాత మళ్లీ దిగ్విజయ్‌సింగ్ సోదరుడితో పాటు బీజేపీలో చేరిన అనేకమంది కాంగ్రెస్ నేతలు మళ్లీ స్వంత పార్టీలోకి వచ్చారు. అయితే పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందన్న విశ్వాసం ఉన్నప్పుడే ఏ విజిల్ అయినా పనిచేస్తుంది. గుజరాత్‌లోనే కాదు, అనేక రాష్ట్రాల్లో నరేంద్రమోదీ ఇతర పార్టీల నేతల్ని ఎలా మచ్చిక చేసుకోవాలో, తన పార్టీని ఎలా విస్తరించాలో అన్న విషయంపై పట్టు సాధించారు. రాజకీయాల్లో అవసరాలు, ప్రయోజనాలు, ప్రలోభాలను అధిగమించి వ్యవహరించేవారు అరుదు. మొగల్స్, పోర్చుగీస్, డచ్, బ్రిటిష్ వారు దండయాత్రలు చేసి రాజ్యాలు కబళించినప్పుడు కూడా వారి అండకోసం స్థానిక రాజులు ప్రయత్నించిన

# మోదీ అతి జాగ్రత్త



భారత ప్రధాని నరేంద్రమోదీ ఆసియాన్ సదస్సుకు వెళ్ళడం లేదు. కౌలాలంపూర్‌లో ఈనెల 26%-%27తేదీల్లో జరగబోతున్న ఈ సదస్సుకు ఆయన వర్చువల్‌గా హాజరవుతారని మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రాహీం గురువారం ప్రకటించడంతో పాటు, దీపావళి వేడుకల కారణంగానే మోదీ రాలేకపోతున్నారని కూడా తెలియచేశారు. మలేషియా అధ్యక్షతన జరిగే ఈ సదస్సు విజయవంతం కావాలని ఆశిస్తూ మోదీ కూడా తన ట్వీట్‌లో ఈ వర్చువల్ హాజరు అంశాన్ని ఖరారుచేశారు. వ్యక్తిగత గైర్హాజరుకు కారణం దీపావళి వేడుకలంటూ పైకి చెబుతున్నప్పటికీ, దగ్గరపడిన బిహార్ ఎన్నికలు కారణం కావచ్చునని విశ్లేషకుల వాదన. కానీ, కాంగ్రెస్‌కు మాత్రం ఇందులో మరోకోణం కనిపించింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ సదస్సుకు వస్తున్నందున మోదీ ఇలా మొఖం చాటేస్తున్నారని కాంగ్రెస్ ప్రతినిధి జైరామ్ రమేష్ అంటున్నారు. 'సోషల్ మీడియాలో ట్రంప్‌ను ఆకాశానికి ఎత్తేయడం వేరు, పక్కనే నిలబడి భుజంభుజం రాసుకోవడం వేరు. ఆపరేషన్ సిందూర్‌ను తానే ఆపానని యాభైమూడుసార్లు, భారత్ ఇకపై రష్యా చమురు కొనబోదని ఇప్పటికే ఐదుసార్లు చెప్పుకున్న మనిషికి ఎదురుపడటం రిస్కే' అని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. మొన్నటికి మొన్న గాజా శాంతి సదస్సుకు మోదీ గైర్హాజరు కావడానికి కూడా ఇదే కారణమని గుర్తుచేస్తూ, ఇలా అంతర్జాతీయవేదికలకు మొఖం చాటేస్తూంటే ప్రపంచనాయకులతో ముచ్చట్లు, వారితో ఫోటోలు దిగుతూ తనను తాను విశ్వగురుగా అభివర్ణించుకొనే అవకాశం తప్పిపోతుంది కదా? అని జైరాం రమేష్ ఎద్దేవా చేస్తూ, 'బచ్‌కే రే రహ్నారే బాబా, బచ్‌కే రహ్నారే' అన్న పాత హిందీ చిత్రగీతాన్ని గుర్తుచేశారు. బిహార్ ఎన్నికలు భారతీయ జనతాపార్టీకి ముఖ్యమే కానీ, ఒక అంతర్జాతీయ సదస్సుకోసం మోదీ ఓ రెండురోజులు తన షెడ్యూల్ సర్దుకోలేరా? ఆసియాన్‌తో మనబంధం ఇటీవల బాగా బలపడింది కూడా. అనేకదేశాధినేతలతో చర్చలు జరపగలిగే అవకాశం ఉండికూడా కౌలాలంపూర్ పోవద్దన్న నిర్ణయం వెనుక ట్రంప్‌కు ఎదురుపడటం ఎందుకన్న ఆలోచన ఉండే ఉంటుంది. మోదీ తనకు ఆప్తమిత్రుడని అంటూనే ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న ట్రంప్‌కు ఎదురుపడటం ప్రమాదమే. అంతా సవ్యంగా ఉన్నప్పుడే ట్రంప్‌తో భేటీ అంటే ఒక అనిశ్చితి. ఓ ప్రమాదహెచ్చరిక. ఎత్రతివాచీలే ఉంటాయన్న నమ్మకమేమీ లేదు. ఉక్రెయిన్ అధ్యక్షుడి గతానుభవం తెలియనిదేమీ కాదు. గురువారం మళ్ళీ రెండు రష్యన్ చమురుకంపెనీలపై ట్రంప్ సరికొత్త ఆంక్షలు విధిస్తే, ఇటువంటివి చాలా చూశామని రష్యా తేలికగా తీసిపారేసింది. ముడిచమురు కొనడం ఆపేస్తానని మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ చెబుతున్నప్పుడల్లా మన ప్రభుత్వం ఔననీ, కాదనీ అనకుండా, అతి జాగ్రత్తగా మాట్లాడుతూ వస్తోంది. ట్రంప్ మాటలు నమ్మక్కర్లేదని అనుకున్నప్పటికీ, అమెరికా ఒత్తిళ్ళతో గతంలో చాలా రాజీలు పడిన, ఆయా దేశాలనుంచి చమురుకొనడం మానేసిన అనుభవం మనకు ఉన్నది కనుక, ట్రంప్ ఒత్తిడిమేరకు రష్యా నుంచి చమురు దిగుమతులు వేగంగా తగ్గించుకొనే ఆలోచనలో భారత్ ఉండవచ్చు. దేశప్రయోజనాలే పరమావధి అని పైకి చెబుతున్నప్పటికీ, ప్రస్తుత భారీ దిగుమతుల్లోనూ సామాన్యుల ప్రయోజనాలు అంతగా లేవు కనుక, ఆ నిర్ణయం ఎప్పుడైనా జరగవచ్చు. అధికారంలోకి రాగానే ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించగలననుకున్న ట్రంప్ అది సాధ్యం కాకపోవడంతో తలకిందులైపోతున్నారు. పుతిన్‌ను దారికి తేవడం సాధ్యంకాక, మళ్ళీ జెలెన్‌స్కీమీద కన్నెర్రచేశారు. తక్షణమే యుద్ధం ఆగాలంటే రష్యా ఆక్రమించుకున్న ప్రాంతాలన్నింటినీ ఉక్రెయిన్ వదులుకోవాలని ఒత్తిడి తెస్తున్నారు. ఉక్రెయిన్‌కు తోమహాక్ క్షిపణులు ఇస్తానని బెదిరించినంతమాత్రాన రష్యా వొణికిపోతుందని అనుకోవడం అవివేకం. రష్యన్ నగరాలన్నింటినీ ధ్వసం చేయగల ఆ క్షిపణులు నిజంగానే ఉక్రెయిన్ చేతికి వస్తే, అది మరో ప్రపంచయుద్ధానికి దారితీస్తుంది తప్ప యుద్ధం ముగిసిపోదు. ఇంతాచేసి చివరకు జెలెన్‌స్కీకి క్షిపణులు ఇవ్వనుపొమ్మనడం ద్వారా ట్రంప్ మరింత పరువుపోగొట్టుకున్నారు. ట్రంప్ స్టేట్స్‌మాన్ కాదు, షోమాన్ అన్న వ్యాఖ్య పూర్తినిజం. పెద్దరికంతో, గుంభనంగా వ్యవహారాలు నెరపడం ఆయనకు తెలియదు. భారత్%-%అమెరికా వాణిజ్యచర్చలు కొలిక్కివచ్చి, ఒప్పందాలమీద సంతకాలు అయ్యేంతవరకూ తప్పించుకు తిరుగువాడు ధన్యుడే.

# ఇన్ఫోసిస్ వర్క్ ఫ్రమ్ హోమ్: కొత్త రూల్‌పై కన్ఫ్యూజన్..




దేశీయ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ ఇటీవల వర్క్ ఫ్రమ్ హోమ్ .. ఆఫీస్ హాజరుకు సంబంధించిన కొత్త రూల్ జారీ చేసింది. తమ ఉద్యోగులు నెలలో కనీసం 10 రోజులు ఆఫీసుకు హాజరుకావాలని కొత్త నిబంధనను అమల్లోకి తెచ్చిన నేపథ్యంలో అదనపు వర్క్ ఫ్రమ్ హోమ్ రోజులు అవసరమయ్యే ఉద్యోగులు గందరగోళంలో ఉన్నారు. దీనికి సంబంధించి ఇన్ఫోసిస్ స్పష్టత ఇచ్చింది.

### ఉద్యోగుల్లో గందరగోళం

ఒక ఉద్యోగి నెలలో కనీసం 10 రోజులు ఆఫీసు నుండి పనిచేయకపోతే "సిస్టమ్ ఇంటర్వెన్షన్"కు దారితీస్తుందని కంపెనీ ప్రకటించింది. అయితే ఈ పదం వాడకం ఉద్యోగుల్లో ఆందోళనకు దారితీసింది. ఏదైనా అత్యవసర కారణం లేదా ఉన్నతాధికారుల అనుమతితో వర్క్ ఫ్రమ్ హోమ్ తీసుకుంటే, అది యాప్‌లో నమోదు కాకపోతే తమ సెలవు కోతకు గురవుతుందని ఉద్యోగులు ఆందోళన పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎంప్లాయీ యాప్ పై స్పష్టత వచ్చింది.

### మేనేజర్ అప్రూవల్ తప్పనిసరి

ఇన్ఫోసిస్ ఉద్యోగులు తమ హాజరును యాప్‌లో నమోదు చేస్తారు. వర్క్ ఫ్రమ్ హోమ్ రిక్వెస్ట్‌లను ఈ యాప్ ఇకపై నేరుగా ఆమోదించదు. ఉద్యోగులు తప్పనిసరిగా తమ కార్యాలయంలో నెలకు 10 రోజులు హాజరు పంచ్ చేయాల్సి ఉంటుందని ఒక సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ను ఉటంకిస్తూ ఎకనమిక్స్ టైమ్స్ కథనంలో పేర్కొంది. ఒక నెలలో అందుబాటులో ఉన్న మొత్తం వర్క్ ఫ్రమ్ హోమ్ రోజుల సంఖ్య, ఇప్పటికే ఉపయోగించిన రోజులు, అందుబాటులో ఉన్న రోజులను యాప్ చూపిస్తుంది. అదనపు డబ్ల్యూఎఫ్‌హెచ్ రోజులను మినహాయింపుగా చూపిస్తామని, వాటిని క్రమబద్ధీకరించడానికి ఉద్యోగి తన మేనేజర్‌కు అప్రూవల్ రిక్వెస్ట్‌ను సమర్పించాల్సి ఉంటుందని యాప్‌లో అప్డేట్ చెబుతోంది. దేశంలోనే రెండో అతిపెద్ద ఐటీ సంస్థ అయిన ఇన్ఫోసిస్‌లో ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ కంపెనీలో సుమారు 3,23,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. అదనపు వర్క్ ఫ్రమ్ హోమ్ రిక్వెస్ట్‌ను ఆమోదించే లేదా తిరస్కరించే విచక్షణను మేనేజర్లకు ఇవ్వడంపైనా ఉద్యోగులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు.

అమల్లోకి కొత్త హైబ్రిడ్ విధానం

ఇన్ఫోసిస్ కొత్త హైబ్రిడ్ విధానం మార్చి 10 నుంచి అమల్లోకి వచ్చింది. వర్క్ ఫ్రమ్ హోమ్ కోసం దరఖాస్తు చేసుకునే రోజుల సంఖ్యను పరిమితం చేస్తున్నట్లు, నెలలో కనీసం 10 రోజులు లేదా వ్యాపార అవసరాలకు అనుగుణంగా ఆఫీసు నుండి పనిచేయాలని కంపెనీ ఫంక్షనల్ హెడ్స్ గత వారం ఒక ఇ-మెయిల్లో ఉద్యోగులకు తెలియజేశారు. ఈ కమ్యూనికేషన్ జాబ్ లెవల్ 5 (%జీ%5) అంతకంటే తక్కువ స్థాయి ఉద్యోగులకు వర్తిస్తుంది.

# దేశంలో టెలికాం యూజర్ల సంఖ్య ఎంతో తెలుసా..

## ట్రాయ్ డిసెంబర్ నివేదికలో వెల్లడి



న్యూఢిల్లీ: దేశీయంగా డిసెంబర్‌లో మొత్తం టెలిఫోన్ సబ్‌స్క్రయిబర్స్ సంఖ్య గతంలో కంటే స్వల్పంగా పెరిగి 118.99 కోట్లకు చేరింది. నవంబర్‌లో ఇది 118.71 కోట్లుగా నమోదైంది. టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ విడుదల చేసిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం ఇటు మొబైల్, అటు ఫిక్స్‌డ్ లైన్ విభాగాల్లో జియో పెద్ద సంఖ్యలో కొత్త యూజర్లను దక్కించుకుంది. వైర్‌లెస్ యూజర్ల విభాగంలో, రిలయన్స్ జియోకి నికరంగా 39.06 లక్షలు, భారతి ఎయిర్‌టెల్‌కు 10.33 లక్షల మంది కొత్తగా జత కాగా వొడాఫోన్ 17.15 లక్షల మందిని కోల్పోయింది. బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ వరుసగా 3.16 లక్షలు, 8.96 లక్షల మంది సబ్‌స్క్రయిబర్స్‌ను కోల్పోయాయి. ఈ విభాగంలో ప్రైవేట్ సంస్థల మార్కెట్ వాటా 91.92 శాతంగా ఉండగా, ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ వాటా కేవలం 8.08 శాతంగా ఉంది. మరోవైపు, వైర్‌లైన్ యూజర్ల సంఖ్య నవంబర్‌లో 3.85 కోట్ల నుంచి డిసెంబర్‌లో 3.92 కోట్లకు చేరింది. జియోకి 6.56 లక్షల మంది, భారతి ఎయిర్‌టెల్‌కు 1.62 లక్షలు, టాటా టెలీకి 9,278 మంది యూజర్లు జతయ్యారు. బీఎస్ఎన్ఎల్ ఏకంగా 33,306 యూజర్లను, ఎంటీఎన్ఎల్ 14,054 మంది సబ్‌స్క్రయిబర్స్‌ను కోల్పోయాయి.

### బ్రాడ్‌బ్యాండ్ యూజర్లు 94.49 కోట్లు..

మొత్తం బ్రాడ్‌బ్యాండ్ యూజర్లు నవంబర్‌లో 94.47 కోట్లుగా ఉండగా, డిసెంబర్‌లో 94.49 కోట్లకు చేరింది. రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ సబ్‌స్క్రయిబర్స్ 47.65 కోట్లుగా, భారతి ఎయిర్‌టెల్ యూజర్లు 28.93 కోట్లు, వొడాఫోన్ ఐడియా 12.63 కోట్లు, భారత్ సంచార్ నిగమ్ 3.53 కోట్లు, ఎట్రియా కన్వర్జెన్స్ టెక్నాలజీస్ యూజర్లు 22.7 లక్షల మంది ఉన్నారు. బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్లో 50.43 శాతం వాటాతో జియో అగ్రస్థానంలో ఉండగా, భారతి ఎయిర్‌టెల్ (30.61 శాతం), వొడాఫోన్ ఐడియా (13.37 శాతం) తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

# మారుమూల ప్రాంతాల్లో ఇంటర్నెట్.. స్టార్‌లింక్‌తో జియో ఒప్పందం

శాటిలైట్ ఆధారిత బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ సేవలను భారతదేశంలో ప్రవేశపెట్టడానికి రిలయన్స్ జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ (జేపీఎల్) ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఈ సహకారం డిజిటల్ అంతరాన్ని పూడ్చడంలో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా మారుమూల, సరైన డిజిటల్ కనెక్టివిటీలేని ప్రాంతాల్లో కమ్యునికేషన్ సేవలను అందించేందుకు తోడ్పడుతుందని నమ్ముతున్నారు. ఇప్పటికే ఎయిర్‌టెల్ కూడా దేశంలోని తన వినియోగదారులకు స్టార్‌లింక్ సేవలు అందించేందుకు స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం చేసుకుంది. భారత్‌లో స్టార్‌లింక్ సేవలు ప్రారంభం కావాలంటే రెగ్యులేటరీ అనుమతులు అవసరమవుతాయి. అందుకోసం కంపెనీ ట్రాయ్ వద్ద అనుమతులకు అవసరమైన పత్రాలు దాఖలు చేసింది. దీనిపై తుని నిర్ణయం వెలువడకుముందే దేశీయ టెలికాం కంపెనీలు స్పేస్‌ఎక్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం దేశంలోని అన్ని ప్రాంతాల్లోని కస్టమర్లకు మెరుగైన కనెక్టివిటీని అందించేందుకు చేస్తున్న కృషిని హైలైట్ చేస్తుంది. జియో ఫైబర్, జియోఎయిర్ ఫైబర్ వంటి ప్రస్తుత బ్రాడ్‌బ్యాండ్ సర్వీసులను స్టార్‌లింక్ భర్తీ చేయనుంది. సాంప్రదాయ ఫైబర్ నెట్‌వర్క్‌లు విస్తరించే అవకాశం ఉన్న ప్రాంతాలకు హైస్పీడ్ ఇంటర్నెట్‌ను అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యంగా పెట్టుకుంది. విస్తృతమైన రిటైల్ నెట్‌వర్క్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా స్టార్‌లింక్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని జియో యోచిస్తోంది. అందుకు అవసరమైన ఇన్‌స్టలేషన్, యాక్టివేషన్, సర్వీస్ అవసరాలకు అనుగుణంగా కస్టమర్ సపోర్ట్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తుంది. వినియోగదారులకు సరసమైన, విశ్వసనీయమైన బ్రాండ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందించేందుకు ఈ చర్యలు చేపడుతున్నట్లు కంపెనీ పేర్కొంది. రిలయన్స్ జియో గ్రూప్ సీఈఓ మాథ్యూ వోమెన్ ఈ భాగస్వామ్యంపై స్పందిస్తూ..'జియో బ్రాండ్‌బ్యాండ్ ఎకోసిస్టమ్‌లో స్టార్‌లింక్‌ను అనుసంధానించడం ద్వారా కనెక్టివిటీని విస్తరిస్తున్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత యుగంలో హై-స్పీడ్ బ్రాండ్‌బ్యాండ్ అవకాశాలను పెంచుతున్నాం' అన్నారు. స్పేస్‌ఎక్స్ ప్రెసిడెంట్, సీఓఓ గ్విన్ షాట్వెల్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ భారతదేశ డిజిటల్ కనెక్టివిటీని విస్తరించడానికి జియోతో కలిసి పనిచేయడం పట్ల ఉత్సాహంగా ఉన్నట్లు తెలిపారు.

**ఇదీ చదవండి: ఎస్‌బీఐ యూపీఐ సేవల్లో అంతరాయం**

### షరతులకు అంగీకారం

దేశంలో శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలకు సంబంధించిన షరతులను స్టార్‌లింక్ అధికారికంగా ఇప్పటికే అంగీకరించింది. ఈ సేవలు ప్రారంభించేందుకు అవసరమైన లైసెన్స్ పొందడానికి భారత ప్రభుత్వం విధించిన నియమాలకు కట్టుబడి ఉంటానని తెలిపింది. స్టార్‌లింక్ భారత్‌లో ప్రవేశించేందుకు ఇది కీలక పరిణామమని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. దేశంలోని మారుమూల ప్రాంతాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయాన్ని అందించాలని స్టార్‌లింక్ ఎప్పటినుంచో యోచిస్తోంది.

### యూజర్ డేటాను దేశంలోనే నిల్వ చేసేలా..

ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం కంపెనీ మొత్తం యూజర్ డేటాను దేశంలోనే నిల్వ చేయాల్సి ఉంటుంది. అవసరమైనప్పుడు ఇంటెలిజెన్స్ ఏజెన్సీలతో ఈ సమాచారాన్ని నిర్ధారించుకోవాలి. దీనికి స్టార్‌లింగ్ అంగీకరించింది. అయితే ఇటీవల టెలికమ్యూనికేషన్స్ విభాగానికి (%ఐశీ%) రాసిన లేఖలో స్టార్‌లింక్ కొన్ని షరతులను సడలించాలని అభ్యర్థించింది. దరఖాస్తు ఆమోదం పొందిన తర్వాత కాలక్రమేణా వాటిని పాటించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం కీలకం కానుంది.

## ఐఐటీ విద్యార్థులకు కొత్త కష్టం.. జాయినింగ్ రోజునే ప్లేస్‌మెంట్ ఆఫర్ రిజెక్ట్..!



ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఆఫర్ అంటే ఎంతో గొప్ప విషయం. చదువు పూర్తికాక ముందే ఉద్యోగం పొందడం వారికి చాలా ఆనందాన్ని ఇస్తుంది. అయితే జాయినింగ్ తేదీనే ఆ ప్లేస్‌మెంట్ ఆఫర్ రివోక్ చేస్తున్నారని ముంబై ఐఐటీ విద్యార్థులు వాపోతున్నారు. ఉద్యోగం వచ్చిందనే ఆనందం లేకుండా పోతుందని బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్లేస్‌మెంట్స్ విషయంలో జరుగుతున్న అన్యాయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. కొత్త ఉద్యోగ ఆఫర్లను స్వీకరించడం అనేది ఇంజినీరింగ్ విద్యార్థులకు కలగా ఉంటుంది. ఆఫర్ రాగానే తమ లైఫ్ సెట్ అయిపోయినట్లే అని భావిస్తూ ఉంటారు. ఫ్యామిలీతో పాటు ఫ్రెండ్స్‌కు ఈ విషయాన్ని చెప్పి ఆనందపడుతూ ఉంటారు. అయితే జాయినింగ్ రోజునే సారీ మీ ఆఫర్ రిజెక్ట్ చేశామని మెసేజ్ వస్తే ఆ విద్యార్థి పరిస్థితి ఎలా ఉంటుంది? ఇప్పటికే విషయాన్ని అందరికీ చెప్పిన తాను నలుగురిలో తల ఎలా ఎత్తుకోవాలో? అనే అవమాన భారంతో చాలా మంది కుమిలి పోతున్నారు. ఈ విషయాన్ని పక్కనపెడితే ఇప్పటికే ఉద్యోగం చేస్తున్న వారు మంచి భవిష్యత్ కోసం వన్ మంత్ నోటీస్ ఇచ్చి కొత్త ఉద్యోగంలో చేరుదామనుకుంటే ఈ రివోక్ లెటర్ మానసికంగా కుంగదిస్తుంది. ఐఐటీ బాంబే విద్యార్థి ప్రసాద్ చౌరే అనే విద్యార్థికి ఇలాంటి కష్టమే వచ్చింది. గత సంవత్సరం డిసెంబర్‌లో, క్యాంపస్ ప్లేస్‌మెంట్ సమయంలో చౌరేకు బిజినెస్ అనలిస్ట్‌గా ఆఫర్ వచ్చింది. అతని ఆన్‌బోర్డింగ్ పత్రాలను సేకరించిన కంపెనీ నుంచి అధికారిక ఆఫర్ లెటర్‌ను పొందడమే కాకుండా డ్యూయల్ ఎంప్లాయిమెంట్‌ను నిషేధిస్తూ ఒక ప్రకటనపై సంతకం చేశాడు. జూన్ 2న చేరడానికి కొన్ని రోజుల ముందు చౌరే తన ఆన్‌బోర్డింగ్ వాయిదా గురించి సందేశం అందుకున్నాడు. చేంజ్ ఇన్ రిక్వైర్‌మెంట్స్ ఫర్ ఫ్యూచర్ బిజినెస్ అని మెన్షన్ చేస్తూ అతడికి మెయిల్ వచ్చింది. దీంతో కంగుతినడం అతని వంతు అయ్యింది. కలల ఉద్యోగం గురించి అందరికీ చెప్పానని చివరకు ఇలా అయ్యిందని వాపోయాడు. తోటి లింక్డ్‌ఇన్ వినియోగదారులు కామెంట్స్‌లో విభాగానికి వెళ్లి చౌరేకు మద్దతు తెలిపారు. మరికొందరు చివరి క్షణంలో ఇలాంటి రద్దులు ఎలా సాధారణ పద్ధతిగా మారాయో? అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో కంపెనీ ఆఫర్లను రద్దు చేయడం అనేది ఒక సాధారణ ధోరణిగా మారుతోంది. అయితే చేసేదేమి లేదని భవిష్యత్‌పై ఆశావాద దృక్పథాన్ని కొనసాగిస్తూ, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన సూచనలను అందించమని అభ్యర్థిస్తూ ప్రసాద్ చౌరా తన పోస్ట్‌ను ముగించారు.ఐఐటీ విద్యార్థులకు కొత్త కష్టం..జాయినింగ్ రోజునే ప్లేస్‌మెంట్ ఆఫర్ రిజెక్ట్..! ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఆఫర్ అంటే ఎంతో గొప్ప విషయం. చదువు పూర్తికాక ముందే ఉద్యోగం పొందడం వారికి చాలా ఆనందాన్ని ఇస్తుంది. అయితే జాయినింగ్ తేదీనే ఆ ప్లేస్‌మెంట్ ఆఫర్ రివోక్ చేస్తున్నారని ముంబై ఐఐటీ విద్యార్థులు వాపోతున్నారు. ఉద్యోగం వచ్చిందనే ఆనందం లేకుండా పోతుందని బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్లేస్‌మెంట్స్ విషయంలో జరుగుతున్న అన్యాయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

## వినియోగదారులకు గూడ్‌న్యూస్.. కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు



గత కొన్ని నెలలుగా వంట నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2024 సెప్టెంబర్‌లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఇది దేశీయ పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది. కానీ ఈ నిర్ణయం వ్యతిరేక ప్రభావాన్ని చూపింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి.. విపరీతంగా పెరుగుతున్న వంట నూనె ధరలు సామాన్యుల వంటగది బడ్జెట్‌ను పెంచేస్తున్నాయి. సెప్టెంబర్ 2024లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి. వంటగదిలో ఉపయోగించే నూనె మరింత ఖరీదైనదిగా మారింది. కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉపశమనం కలిగించే వార్తను అందించింది. ముడి వంట నూనెలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం ని ప్రభుత్వం 20% నుండి 10%కి తగ్గించింది. ఈ తగ్గింపు ముడి పొద్దుతిరుగుడు, సోయాబీన్, పామాయిల్‌పై వర్తిస్తుంది.

**ముడి చమురుపై సుంకాన్ని ఎందుకు తగ్గించారు?**

గత కొన్ని నెలలుగా వంట నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2024 సెప్టెంబర్‌లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఇది దేశీయ పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది. కానీ ఈ నిర్ణయం వ్యతిరేక ప్రభావాన్ని చూపింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి. రెండింటి మిశ్రమ ప్రభావం భారతదేశంలో వంట నూనెల ధరలు మరింత పెరిగాయి. సామాన్యుడి వంటగదిలో గందరగోళం నెలకొంది. ప్రజలు నూనె బాటిల్ కొనడానికి ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించే పరిస్థితి ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ముడి వంట నూనెలపై కస్టమ్స్ సుంకాన్ని 20% నుండి 10% కు తగ్గించాలని నిర్ణయించింది. ఈ తగ్గింపు ముఖ్యంగా ముడి పొద్దుతిరుగుడు, సోయాబీన్, పామాయిల్‌లకు వర్తిస్తుంది. ఈ నూనెలను భారతదేశంలో వంట కోసం విస్తృతంగా ఉపయోగిస్తారు. ఈ చర్య చమురు ధరలను తగ్గిస్తుందని, వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఇప్పుడు ముడి చమురు, శుద్ధి చేసిన చమురు మధ్య సుంకంలో తేడా 8.75% నుండి 19.25%కి పెరగడం అంటే ఏమిటో అర్థం చేసుకుందాం. సరళంగా చెప్పాలంటే, ముడి నూనె అంటే నేరుగా దిగుమతి చేసుకుని శుద్ధి చేయని ఆయిల్. మరోవైపు శుద్ధి చేసిన నూనె అంటే ఇప్పటికే ప్రాసెస్ చేసినది. అలాగే ప్రత్యక్ష వినియోగానికి సిద్ధంగా ఉండేది. గతంలో ముడి ఆయిల్, శుద్ధి చేసిన ఆయిల్ మధ్య సుంకంలో వ్యత్యాసం 8.75% మాత్రమే. అంటే, శుద్ధి చేసిన నూనెను దిగుమతి చేసుకోవడం అంత ఖరీదైనది కాదు. కానీ ఇప్పుడు ప్రభుత్వం ముడి చమురుపై సుంకాన్ని తగ్గించి ఈ వ్యత్యాసాన్ని 19.25%కి తగ్గించింది. దీని కారణంగా కంపెనీలు ఇప్పుడు ముడి ఆయిల్ దిగుమతి చేసుకుని భారతదేశంలోనే శుద్ధి చేయడానికి ఇష్టపడతాయి. ఇది దేశంలో శుద్ధి పరిశ్రమను పెంచుతుంది. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అలాగే శుద్ధి చేసిన నూనెల దిగుమతి తగ్గుతుంది. అలాగే, ముడి ఆయిల్ ధర తగ్గింపు కారణంగా శు ద్ధి చేసిన నూనె ధర కూడా తగ్గవచ్చు. వినియోగదారులకు గూడ్‌న్యూస్.. కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు

## విజయ్ మాల్యాకు వివిధ దేశాలలో ఎలాంటి ఆస్తులు ఉన్నాయి? వాటి విలువ ఎంత?



28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్.. భారతదేశంలో కేసులు ఎదుర్కొంటున్న సమయంలో దేశం విడిచి పారిపోయిన వ్యక్తులలో విజయ్ మాల్యా ఒకరు. ఆయన ఒక తెలివైన వ్యాపారవేత్త, క్రీడాభిమాని. రాజకీయ అనుభవజ్ఞుడు. కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసివేత తర్వాత మాల్యా దురదృష్టం ప్రారంభమైంది. ఆర్థిక అవకతవకలు, రుణాలు తిరిగి చెల్లించకపోవడం వంటి కొన్ని తీవ్రమైన ఆరోపణలను ఆయన ఎదుర్కొన్నారు. 2016లో దేశం విడిచి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు. విజయ్ మాల్యా చెప్పిన దాని ప్రకారం, బ్యాంకుల నుండి అతను పొందిన రుణాలు రూ.4,000 కోట్ల కంటే కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. వడ్డీ అంతా కలిపితే రూ.6,203 కోట్లు అవుతుంది. అయితే ప్రభుత్వం అతని ఆస్తులను స్వాధీనం చేసుకుని రూ.14,131.60 కోట్లు రికవరీ చేసినట్లు తెలుస్తోంది. అయితే తాను తీసుకున్న దానికంటే ఎక్కువ రికవరీ చేసినట్లు మాల్యా ఆరోపణ. భారతదేశంలో విజయ్ మాల్యాకు చెందిన అనేక ఆస్తులను బ్యాంకులు జప్తు చేశాయి. అయితే, విజయ్ మాల్యాకు ఇప్పటికీ అపారమైన ఆస్తులు ఉన్నాయి. విజయ్ మాల్యాకు భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా వ్యాపారాలు ఉన్నాయి. ఫోర్బ్స్ ది ఇండిపెండెంట్ ప్రకారం.. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు %ఃూా% జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా నికర విలువ 2013లో 750 మిలియన్ల నుండి జూలై 2022 నాటికి1.2 బిలియన్లకు పెరిగింది. అయితే, అతని ఎయిర్‌లైన్ సామ్రాజ్యం ఆర్థిక పతనం, చట్టపరమైన సవాళ్లు మాల్యాను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టాయి. 28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్ ఒప్పందాలతో అతను ఒక ప్రధాన వ్యాపారవేత్తగా ఎదిగాడు. అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజాలో విజయ్ మాల్యాకు ఒక పెంట్ హౌస్ ఉందని, దీనిని 2010లో 2.4 మిలియన్లకు కొనుగోలు చేశారని తెలుస్తోంది. దీనితో పాటు, అతను ఒకే భవనంలో మూడు లగ్జరీ కాండోలను కలిగి ఉన్నాడని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. ఈ లగ్జరీ కాండోలలో రెండు తన కుమార్తెతో కలిసి కొనుగోలు చేశాడు. దీనికి తోడు, అతను ఫ్రాన్స్‌లోని లే గ్రాండే జార్డిన్ ఎస్టేట్‌ను కలిగి ఉన్నాడు, ఇది కేన్స్ సమీపంలోని సెయింట్-మార్గరైట్ ద్వీపంలో ఉంది.

**విజయ్ మాల్యా ప్రస్తుతం కలిగి ఉన్న కొన్ని ఆస్తులు:**

లండన్‌లోని 19వ శతాబ్దపు, చాలా ప్రతిష్టాత్మకమైన భవనం అయిన కార్న్‌వాల్ టెర్రస్‌లోని 18, 19 ఫ్లాట్లలో ఆస్తులు. బ్రిటన్‌లోని హెర్ట్‌ఫోర్డ్‌షైర్‌లో లేడీవాక్ మాన్షన్. ముంబైలోని నేపియన్ సీ రోడ్‌లోని ఒక బంగ్లా బెంగళూరులోని కింగ్‌ఫిషర్ టవర్‌లోని ఒక పెంట్ హౌస్ అమెరికాలోని కాలిఫోర్నియాలో ఒక భవనం అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజా పెంట్‌హౌస్

## వాహనదారులకు షాక్.. కొత్త ట్రాఫిక్ రూల్స్.. ఈ తప్పు చేస్తే రూ.25 వేల జరిమానా..?



ఇప్పుడు ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేసింది. 2025 నుండి దేశవ్యాప్తంగా కొత్త ట్రాఫిక్ చలాన్ నియమాలు అమల్లోకి వచ్చాయి. వీటిలో చాలా పాత నియమాలు మరింత కఠినతరం అయ్యాయి. ఇప్పుడు రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు అలాంటి.. భారతదేశంలో ప్రతి సంవత్సరం వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రమాదాలకు అతిపెద్ద కారణం ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడమే. ప్రజలు అతివేగంతో నడపడం, వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ వాడటం, హెల్మెట్ ధరించకపోవడం లేదా మద్యం సేవించి వాహనం నడపడం వంటి తప్పులు చేస్తారు. వీటిపై ప్రభుత్వం భారీ జరిమానాలు విధిస్తుంది. ఇప్పుడు ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేసింది. 2025 నుండి దేశవ్యాప్తంగా కొత్త ట్రాఫిక్ చలాన్ నియమాలు అమల్లోకి వచ్చాయి. వీటిలో చాలా పాత నియమాలు మరింత కఠినతరం అయ్యాయి. ఇప్పుడు రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు అలాంటి తప్పు చేయడం వల్ల మీకు భారీగా నష్టం వాటిల్లుతుంది.

**తాగి వాహనం నడపడం ఖరీదైనది:**

కొత్త నిబంధనల ప్రకారం.. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే, మొదటిసారి రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధించవచ్చు. అదే వ్యక్తి మళ్ళీ అదే తప్పు చేస్తే జరిమానా రూ.15,000 వరకు ఉండవచ్చు. జైలు శిక్ష 2 సంవత్సరాల వరకు పెరగవచ్చు.

**ఇప్పుడు రెడ్ లైట్ దాటితే రూ. 5000 జరిమానా:**

మీరు సిగ్నల్‌ను క్రాస్ చేసినట్లయితే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. అందుకు మీరు రూ. 5,000 చలాన్ చెల్లించాల్సి ఉంటుంది. గతంలో ఈ జరిమానా రూ. 500 మాత్రమే.గూడ్‌న్యూస్.. కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు.. తులం ధర ఎంతో తెలుసా..? భూమికి 400 అడుగుల ఎత్తులో విజయ్ మాల్యా ఇల్లు.. హౌస్ ఖరీదు ఎంతంటే డెలివరీ బాక్స్‌పై ఈ చిన్న గుర్తు ఏంటో తెలిస్తే షాకవుతారు అతి వేగంగా నడిపితే..

**అదనపు లగేజీని తీసుకెళ్తే భారీ జరిమానాలు:**

నిర్దేశించిన వేగం కంటే వేగంగా వాహనం నడిపితే రూ.5,000 వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అదే సమయంలో ట్రక్కు లేదా వాణిజ్య వాహనం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ వస్తువులను తీసుకువెళితే రూ.20,000 కంటే ఎక్కువ జరిమానా విధించబడుతుంది. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే.. ఇప్పుడు మీరు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడితే మీరు రూ. 5,000 జరిమానా చెల్లించాలి. అయితే మీకు డిజిలాకర్ లేదా ఎంపరివాహన్ యాప్‌లో చెల్లుబాటు అయ్యే డీఎల్ ఉన్న సరిపోతుంది. పొల్యూషన్ సర్టిఫికేట్ లేకుంటే జరిమానా: వాహనం నుంచి వచ్చే పొగను నియంత్రించడానికి పియుసి సర్టిఫికేట్ తప్పనిసరి. మీ దగ్గర అది లేకపోతే, మీకు రూ. 10,000 జరిమానా, 6 నెలల జైలు శిక్ష విధించవచ్చు. దీనితో పాటు సమాజ సేవను కూడా ఆదేశించవచ్చు.

**సీట్ బెల్ట్ పెట్టుకోనందుకు చలాన్:**

ఇప్పుడు డ్రైవర్ మాత్రమే కాదు, కారులోని ప్రయాణికులందరూ సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి. ముందు కూర్చున్నా, వెనుక కూర్చున్నా, సీట్ బెల్ట్ ధరించకపోతే రూ.1,000 జరిమానా విధించబడుతుంది. బైక్‌పై ముగ్గురు ప్రయాణించినా జరిమానా: ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు కూర్చుని ఉన్నట్లు తేలితే, వెయ్యి రూపాయల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. హెల్మెట్ లేకుండా బైక్ నడిపినా.. గతంలో హెల్మెట్ ధరించకపోతే రూ.100 జరిమానా ఉండేది. ఇప్పుడు దానిని రూ.1,000కి పెంచారు. అలాగే, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్‌ను కూడా 3 నెలల పాటు సస్పెండ్ చేయవచ్చు.

**మైనర్ వాహనం నడిపితే కఠిన శిక్ష:**

మైనర్ వాహనం నడుపుతూ పట్టుబడితే, అతని తల్లిదండ్రులు లేదా సంరక్షకులకు రూ.25,000 జరిమానా, 3 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారు. దీనితో పాటు ఆ వాహనం రిజిస్ట్రేషన్ 1 సంవత్సరం పాటు రద్దు చేస్తారు. ఆ మైనర్‌కు 25 సంవత్సరాల వయస్సు వచ్చేలోపు డ్రైవింగ్ లైసెన్స్ లభించదు.మొబైల్ వాడకంపై కఠినతరం:

డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం ఇప్పుడు మరింత తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. దీని వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా రెట్లు పెరుగుతాయి. అందుకే దీనికి రూ.5,000 వరకు జరిమానా విధించవచ్చు.

## గుడ్‌న్యూస్.. ఈ మారుతి కారుపై డిస్కౌంట్ ఆఫర్.. జూన్ 30 వరకే అవకాశం!











మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది.. మారుతి సుజుకి జూన్ నెలకు తన కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈసారి కంపెనీ ప్రీమియం 6-సీటర్ పై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ నెలలో నెక్సా పోర్ట్‌ఫోలియోలో చేర్చిన 6 కొనుగోలుపై వినియోగదారులు రూ.25,000 వరకు ప్రయోజనం పొందవచ్చు.మారుతి సుజుకి జూన్ నెలకు తన కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈసారి కంపెనీ ప్రీమియం 6-సీటర్ 6 పై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ నెలలో నెక్సా పోర్ట్‌ఫోలియోలో చేర్చిన6 కొనుగోలుపై వినియోగదారులు రూ.25,000 వరకు ప్రయోజనం పొందవచ్చు. ఈ డిస్కౌంట్ ఎక్స్ఛేంజ్ బోనస్ రూపంలో ఉంటుంది. ఇది అన్ని వేరియంట్లపై వర్తిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ కారుపై క్యాష్ డిస్కౌంట్, కార్పొరేట్ స్కీమ్ లేదా కన్స్యూమర్ ఆఫర్ అందుబాటులో లేవు. దీని ధర గురించి మాట్లాడుకుంటే, 6 ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 11.84 లక్షలు.

ఈ డిస్కౌంట్ ఎక్స్ఛేంజ్ బోనస్ రూపంలో ఉంటుంది. ఇది అన్ని వేరియంట్లపై వర్తిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ కారుపై క్యాష్ డిస్కౌంట్, కార్పొరేట్ స్కీమ్ లేదా కన్స్యూమర్ ఆఫర్ అందుబాటులో లేవు. దీని ధర గురించి మాట్లాడుకుంటే, 6 ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 11.84 లక్షలు. మారుతి 6 శక్తివంతమైన పనితీరు కోసం తాజా 1.5-లీటర్ డ్యూయల్ జెట్ పెట్రోల్ ఇంజిన్‌తో అమర్చబడి ఉంది. ఇది మెరుగైన మైలేజ్, సున్నితమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 114 శక్తిని, 137 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.మారుతి 6 శక్తివంతమైన పనితీరు కోసం తాజా 1.5-లీటర్ డ్యూయల్ జెట్ పెట్రోల్ ఇంజిన్‌తో అమర్చబడి ఉంది. ఇది మెరుగైన మైలేజ్, సున్నితమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 114 శక్తిని, 137 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో పాటు ప్యాడిల్ షిఫ్టర్లతో కూడిన 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందుతుంది. ఈ ప్రీమియం జీటా, ఆల్ఫా, ఆల్ఫా ం వంటి ట్రిమ్‌లలో లభిస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో పాటు ప్యాడిల్ షిఫ్టర్లతో కూడిన 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందుతుంది. ఈ ప్రీమియం జీటా, ఆల్ఫా, ఆల్ఫా ం వంటి ట్రిమ్‌లలో లభిస్తుంది. మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది. దీనితో పాటు, కారులో 7-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంది. ఇది కి మద్దతు ఇస్తుంది. మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది. దీనితో పాటు, కారులో 7-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంది. ఇది కి మద్దతు ఇస్తుంది.


## ఓలా ఈవీ బైక్‌పై మతిపోయే ఆఫర్.. అదేంటో తెలుసుకోవాల్సిందే..!



భారతదేశంలో ఎలక్ట్రిక్ వెహికల్స్ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతుంది. ముఖ్యంగా ఈవీ స్కూటర్లను ప్రజలు ఎక్కువగా ఆదరిస్తున్నారు. అయితే క్రమేపి బైక్ లవర్స్ కూడా ఈవీ వైపు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీ ఓలా రోడ్ స్టర్ పేరుతో ఈవీ బైక్‌ను లాంచ్ చేసింది. తాజాగా ఆ బైక్‌పై నమ్మశక్యం కానీ ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రముఖ ఈవీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ తన రోడ్‌స్టర్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ రూ.10,000 విలువైన ప్రయోజనాలను అందిస్తున్నట్లు ప్రకటించింది . ఈ ఆఫర్‌లో కంపెనీ బ్యాటరీ ప్యాక్ కోసం ఉచిత ఎక్స్‌టెండెడ్ వారెంటీ, ఫ్రీ మూవ్ ఓఎస్ ప్లస్‌తో పాటు అవసరమైన ఫ్రీ మెయిన్‌టెనెన్స్ సేవలను అందిస్తోంది. ఈ ఆఫర్ మొదటి 5,000 మంది కస్టమర్లకు మాత్రమే వర్తిస్తుందని షరతు పెట్టింది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ కోసం 'ఎసెన్షియల్ కేర్' ప్యాకేజీలో మోటార్ సైకిల్ భద్రత, గరిష్ట పనితీరును నిర్ధారించడానికి కీలకమైన భాగాలను కవర్ చేసే 18 పాయింట్ల తనిఖీ ఉంటుంది. ఈ సర్వీసింగ్ ద్వారా బ్రేక్లు, టైర్లు, యాక్సిల్ మరిన్ని వంటి కీలక భాగాలను చెక్ చేస్తారు. అదనంగా రియల్ ప్రొడెక్ట్స్ వినియోగానికి హామీ ఇస్తుంది. అలాగే సర్టిఫైడ్ నిపుణుల నైపుణ్యం ద్వారా మద్దతు ఇస్తుంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ అన్ని వేరియంట్లలో 4.3 అంగుళాల ఎల్‌సీడీ ఇన్స్ట్రుమెంట్ డిస్ ప్లేతో ఆకట్టుకుంటుంది. బ్లూటూత్ కనెక్టివిటీ, టర్న్-బై-టర్న్ నావిగేషన్, రివర్స్ మోడ్, క్రూయిజ్ కంట్రోల్ వంటి కీలకమైన ఫీచర్లను ఈ స్క్రీన్ ద్వారా పొందవచ్చు. అందువవల్ల రోజువారీ రైడింగ్ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. భద్రత, సాంకేతికత పరంగా, ఓలా ప్రతి మోడల్ బ్రేక్-బై-వైర్ టెక్నాలజీ మరియు టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ కూడా అందుబాటులో ఉంటుంది. రోడ్ల స్టర్ ఎక్స్ సమతుల్య ప్రయాణం కోసం టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్క్, డ్యూయల్ రియర్ షాక్ అబ్జార్బర్లతో ఆకట్టుకుంటుంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్‌ను మూడు బ్యాటరీ శక్తితో నడిచే వేరియంట్లలో అందుబాటులో ఉన్నాయి. అన్నీ ఒకే 7 కేడబ్ల్యూ మిడ్-మౌంటెడ్ మోటారుతో మద్దతు ఇస్తుంది. బేస్ వేరియంట్ (2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ) రూ.74,999 ధరతో వస్తుంది. అలాగే ఈ బైక్‌ను ఓ సారి ఫుల్‌గా చార్జ్ చేస్తే 140 కి.మీ మైలేజ్ ఇస్తుంది. మిడ్-వేరియంట్ 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో అందుబాటులో ఉంటుంది. ఈ బైక్ ధర రూ. 84,999గా ఉంటే 196 కి.మీ.ల మైలేజ్ ఇస్తుంది. టాప్ వేరియంట్ 4.5 కడబ్ల్యూహెచ్ బ్యాటరీతో అందుబాటులో ఉంటుంది. ఈ ప్రీమియం మోడల్ ధర రూ.94,999గా ఉంది. అలాగే ఈ బైక్ 252 కి.మీ. మైలేజ్ అందిస్తుంది.


# ఔషధానికి ఏఐ దన్ను

లైఫ్‌సైన్సెస్ రంగంలోనూ కృత్రిమ మేధస్సు (ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. మారుతున్న జీవనశైలికి అనుగుణంగా పొంచి ఉన్న ప్రాణాంతక వ్యాధులను జన్యు శాస్త్రం సాయంతో నిర్మూలించే అధ్యయనంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ కీలకంగా మారుతున్నదిప్పుడు. జెనోమిక్స్ ఆధారంగా పర్సనలైజ్డ్ మెడిసిన్ ఆవిష్కరణలో దూసుకుపోతున్న హైదరాబాదీ ఏఐ-ఆధారిత జీనీపవరెక్స్.. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్‌కు కీలక భాగస్వామిగా మారింది. ఈ రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంతో జన్యుశాస్త్ర అధ్యయనంలో ఎన్నో అంతు చిక్కని, సుదీర్ఘకాలంగా వేధించే మొండి వ్యాధులకు కూడా సులభమైన రీతిలో కచ్చితత్వంతో పనిచేసే మందులను తయారు చేసే వీలుంటుంది. అత్యాధునిక సీక్వెన్సింగ్, ఏఐ ఆధారిత విశ్లేషణ, ప్రెడిక్టివ్ హెల్త్‌కేర్, ప్రెసిషన్ మెడిసిన్, దీర్ఘకాలిక వ్యాధులపై అధ్యయనంలో ఈ సంస్థల భాగస్వామ్యం కీలక మలుపు కానుంది.అత్యంత ప్రభావవంతంగా పనిచేసే పర్సనలైజ్డ్ మెడిసిన్ తయారీ, క్లినికల్ గ్రేడ్ జన్యు సేవలు, జన్యు శాస్త్రం, బయో ఇన్ఫర్మేటిక్స్ వంటి అంశాల్లో ఈ కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా సేవలు అందించనున్నాయి. ఏఐ ఆధారిత డేటా, సీక్వెన్ ప్లాట్‌ఫారంలను కలిగిన ఎంజీఐతో కలిసి పనిచేయడంలో జన్యుశాస్త్రంతో కూడిన వ్యక్తిగత వైద్య సేవల్లో గేమ్ ఛేంజర్‌గా మారుతుందని జీనీపవరెక్స్ వ్యవస్థాపకులు డా. కళ్యాణ్ రామ్ ఉప్పలూరి తెలిపారు. ఎంజీఐ వద్ద ఉన్న అత్యంత బలమైన సీక్వెన్సింగ్ ప్లాట్‌ఫారంలను తమవద్ద ఉన్న ఏఐ ఆధారిత టెక్నాలజీతో సమ్మిళతం చేయనున్నట్టు చెప్పారు. దీంతో మరింత కచ్చితత్వంతో, లోతైన వివరణాత్మక ఫలితాలను పొందడానికి వీలుంటుందని, దీంతో సకాలంలో ఆరోగ్య సంరక్షణకు నివారణ పరిష్కారాలను పొందవచ్చని జీనీపవరెక్స్ ఎండీ డా. హిమ జ్యోతి చల్లా పేర్కొన్నారు. అనంతరం




ఎంజీఐ టెక్ కంపెనీ ఆసియా-పసిఫిక్ జీఎం రాయ్ టాన్ మాట్లాడుతూ.. 'పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో వైద్య సేవలు అందించడంలో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలకపాత్రను పోషించనుంది. జీనీపవరెక్స్ వద్ద ఉన్న వినూత్న ఏఐ ఆధారిత విశ్లేషణలతో అధునాతన జన్యు సాంకేతికతలను అనుసంధానం చేయడం వలన ఊహించని స్థాయిలో సత్ఫలితాలు పొందే వీలుంటుంది' అన్నారు. అంతర్జాతీయ స్థాయికి.. హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ దేశవ్యాప్తంగా ఏఐ ఆధారిత జెనోమిక్ హెల్త్‌కేర్ సేవలను అందిస్తోంది. నాన్-కమ్యూనికెబుల్ వ్యాధుల నివారణకు అవసరమైన వైద్య సేవలను అందించడంలో జీనీపవరెక్స్ ప్రసిద్ధి చెందింది. గుండె సంబంధిత వ్యాధులు, డయాబెటిస్, వంశపారంపర్యంగా వచ్చే క్యాన్సర్లు, ఫార్మాకో జెనోమిక్స్, దీర్ఘకాలిక, జీవనశైలి సంబంధిత వ్యాధుల స్థితిగతులను అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తూ అధునాతన వైద్యానికి అవసరమైన టెక్నాలజీని అందిస్తోంది. అదేవిధంగా సింగపూర్ కేంద్రంగా 6 ఖండాల్లో విస్తరించిన ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్ సంస్థ.. లైఫ్‌సైన్స్ ఆర్అండ్‌డీ అంశాల్లో అగ్రగామిగా ఎదిగింది. అత్యంత సమర్థవంతమైన క్లినికల్ గ్రేడ్ జీన్ సీక్వెన్సర్లను స్వతంత్రంగా అభివృద్ధి చేసి, భారీగా ఉత్పత్తి చేయగల కొన్ని సంస్థలలో ఎంజీఐ ఒకటి. కాగా, జన్యుశాస్త్ర పరిశోధనలో ఈ రెండు సంస్థల కలయికతో హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ అంతర్జాతీయ స్థాయిలో జన్యు సంబంధిత సేవలను అందించే సంస్థగా నిలవనుంది.

# చెట్టు ఆనవాళ్ల కోసం వెతుకుతున్న పిట్ట




'మనం చెదిరిపోయిన్నాడు మళ్లీ పాత తెలంగాణ వస్తది. బతుకులు ఆగమైతయి. మోసపోతే గోసపడుతం. చెప్పటం నా బాధ్యత. ఒకసారి దెబ్బతింటే..! ఉన్న కూర్పు చెడిపోతే తెలంగాణ సమాజానికి మంచిది కాదు' చేతికి అందివచ్చిన పంట చెడిపోతున్న వేళ రైతు ఆవేదన లాంటిది ఇది. ఎన్నికల నాట జనం పరపర బుద్ధులు పసిగట్టి కేసీఆర్ చేసిన హితబోధ. నిండా 18 నెలల పొద్దు గడవలేదు. కండ్లముందర తెలంగాణ సత్తెనాశనమైంది. ఈనగాచి నకల పాలైంది. పద్నాలుగేండ్లు బాపు బరిగీసి కొట్లాడిన కొట్లాట.. చావు నోట్లో తలపెట్టి పట్టుకొచ్చిన ప్రతిఫలం.. విశ్వకర్మ తీరు పదేండు మస్తిష సారం తీసి కూర్చిన కూర్పు పాడి రాకుండపోయింది. ఇప్పుడిక బాధపడి చేయగలిగింది కూడా ఏమీ లేదు. కాంగ్రెస్ స్వభావమే మోసం. అది తేలిపోయింది, తేటతెల్లమైంది. ఏనాటి రాతోఏలినాటి శనో..! 'మంది మాటలిని మారుమానం బోతే మళ్లొచ్చేసరికి ఇల్లు ఆగమయ్యే' అన్నట్టు ఏంది మనకీ గోస. ఒక ఓటేసిన పాపానికి ఎవడి జాగిరనీ? నీళ్లను మళ్లిస్తున్నరు. కాళేశ్వరాన్ని పండబెట్టి, తెలంగాణను ఎండబెట్టి, నదులను వరుసబెట్టి సాగనంపుతున్నరు? పొరుగు రాష్ట్రం సీఎం చంద్రబాబు గోదావరి నీళ్లు మళ్లించి లేని చోట బనకచర్ల కడుతానంటే.. 'సరే కూర్చొని మాట్లాడుకుందాం రండీ' అని రెడ్‌కార్పెట్ పరిచిండు. ఇక్కడైతే బాగుండదు. బయటపడుతదని ఢిల్లీలో వేదిక పెట్టుకున్నరు. బాబే షెడ్యూల్, ఎజెండా ఖరారుచేస్తే.. బనకచర్ల అంటే బాయికాట్ అని రేవంత్ రియాక్షన్ ఉత్తరం రాసి తెలంగాణ ప్రజలను నమ్మించిండు. అదేరోజు రాత్రికల్లా పరుగు పరుగున ఢిల్లీకి వెళ్లిపోయిండు. చంద్రబాబు కనుసన్నల్లో వేసిన సాంకేతిక కమిటీకి రేవంత్‌రెడ్డి కమిట్‌మెంట్ ఇచ్చివచ్చిండు. నెల రోజుల్లో కమిటీ రిపోర్టు ఇస్తుంది. కమిటీ రిపోర్టుకు ఒప్పుకుంటామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్టు ఆయనే చెప్పకనే చెప్తున్నాడు. జనిగెలు బర్రె నెత్తురు పీల్చినట్టు%ొ% గోదావరి నీళ్లను పీల్చి పిప్పిచేసే ప్రాజెక్టు బనకచర్ల. మన వాటా గోదావరి నీళ్లను రోజుకు రెండు టీఎంసీల చొప్పున ఎత్తిపోసి రాయలసీమను తడిపే ప్రాజెక్టు. అంటే మన కాళేశ్వరం ప్రాజెక్టు కంటే పెద్దది. 100 రోజులకు పైగా నీళ్లు మళ్లించి 200 టీఎంసీలు గుంజేస్తారట. 2026 కల్లా పూర్తిచేసి రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు నీళ్లు మళ్లిస్తామని ఆంధ్ర నీటి వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఏపీలో అధికారికంగా ప్రకటించారు. నిన్నా మొన్నటిదాకా వరద నీళ్లే తీసుకుంటామని చెప్పిన చంద్రబాబు, ఆయన మంత్రివర్గం కేంద్రం భేటీ తర్వాత 'మా వాటా నీటిని తీసుకుంటం' అని వెన్ను విరుచుకొని ప్రకటించింది. కానీ, మన సీఎం రేవంత్ మాత్రం కేంద్ర జల్‌శక్తి శాఖ భేటీలో బనకచర్ల మీద చర్చే జరగలేదని చెప్పి తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా వంచించిండు. పిల్లనిచ్చిన పాపానికి గురువు ఒక్క ఎన్టీఆర్‌కే వెన్నుపోటు పొడిస్తే.. ఓటేసిన పాపానికి శిష్యుడు యావత్తు తెలంగాణ ప్రజానీకాన్ని కుళ్లబొడుస్తున్నడు. వీళ్ల వెన్నుపోటు జల రాజకీయాలతో తెలంగాణలో మళ్లీ ఎన్ని బలిదానాలు జరుగుతాయో? ఇకడో సందర్భం గుర్తుచేయాలి. ఈ వారం నడిమిట్లనే (జూలై 16 నుంచి) ఉత్తరాయనం ముగిసి దక్షిణాయనం జొరబడ్డది. ఖగోళ లెకల ప్రకారం సంక్రాంతి పండుగ నాటినుంచి మొదలై ఆషాఢ శుద్ధ ఏకాదశి వరకు (జూలై 15) ఉత్తరాయనం, అకడినుంచి మొదలై కార్తీక శుద్ధ ఏకాదశి వరకు(జనవరి 14) దక్షిణాయనం. దక్షిణాయనంలో సూర్యకాంతి ప్రభావం స్వల్పమే. ఫలితంగా మనుషుల్లో రోగ నిరోధక శక్తి క్షీణదశలో ఉంటుంది. సరిగ్గా పుషరకాలం కింద ఇదే మాసంలో గ్రామీణ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక విప్లవ పునాది పడ్డది. మిషన్ కాకతీయ ప్రణాళికలకు అంకురార్పణ సమయం. ముఖ్యమంత్రి కేసీఆర్, నాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యాసాగర్‌రావు లాంటి జలరంగ నిపుణుల మేధోమథనం ఊపందుకున్నది. రాత్రింబవళ్లు చర్చలు. రోజుల తరబడి భేటీలు. ఆ ఒత్తిడిలో ఒకసారి కేసీఆర్‌కు స్వల్ప అస్వస్థత అయింది. అగ్గొ%ొ% అప్పుడు లేచాయి గోతికాడి నకలు. కాలేయం పోయిందని ఒకడు.. కిడ్నీలని ఇంకోడు.. ఆనాటి నుంచి మొదలై ఈనాటి దినపొద్దు వరకు కోరని చావు లేదు. కానీ, కేసీఆర్ మునిపంటి వెనుక ఆ బాధను దిగమింగుకున్నడు. చంద్రబాబుతో పాటు ఆంధ్ర సంతతి విధ్వంసం చేసిపోయిన ఒక్కొక్క రంగాన్ని నిలబెట్టుకుంటా వచ్చారు. కాళేశ్వరం కట్టి నీళ్లు వదిలితే.. కృష్ణా నది బేసిన్‌లో ఉన్న మా ఊరు సూర్యాపేట జిల్లా కర్విరాల కొత్తగూడెంలో మత్తడి దుంకింది. పెద్దగుట్ట, చిన్న గుట్ట కింది భూములు పారినయి. అయనం అంటే ప్రయాణం. భూమి తన చుట్టూ తాను తిరగడం. హరీశ్‌రావుకు అయనంతో పోటీపడటం అంటే ఇష్టం. మాటు ప్రయాణం.. చాటు ప్రయాణం చేసేటోడు కాదు. కారు ముందు సీట్ల తాను కూర్చుంటే.. వెనుక సీట్లలో జలరంగ నిపుణులో.. ప్రాజెక్టు నిష్ణాతులో%ొ% అడపా దడపా జర్నలిస్టులో ఆయనతో సాగిపోయేది. అది ఆయన ట్రాక్ స్టైల్. అట్లా కాళేశ్వరం నుంచి కల్వకుర్తి వరకు ఎన్నోసార్లు హరీశ్‌రావుతో కలిసి ప్రయాణం చేసిన అనుభవం నాది. విసుగు, విరామం లేని నిత్య ప్రయాణం. తెల్లవారు ఝాము 2 గంటల వరకు కాళేశ్వరం పనులను పర్యవేక్షించి, మళ్లీ ఉదయం పదిన్నర వరకు కేఎల్ఐ పంపుహౌజ్‌ల వద్ద ఇంజినీర్లతో సమీక్షలు జరిపిన రోజులు కోకొల్లలు. కాళేశ్వరంలో మండ్రగబ్బలు, విషపు తుట్టెల సంచారం. కేఎల్ఐ వద్ద ఎర్ర తేళ్లు, రక్త పెంజర్లు ఎన్నిసార్లు ప్రమాదం తప్పిందో లెక్కే లేదు. బురద భూముల్లో జారిపడబోతూ నిలదొక్కుకున్న సందర్భాలు అతి దగ్గరినుంచి చూశాను. నాకు తెలిసి ఇంట్లో భార్యకు కూడా చెప్పుకొని ఉండరు. మాది నల్లమల అని చెప్పుకునే వాళ్లు పాలమూరు జిల్లా నల్లమల సానువు గ్రామాల్లో ఏం పాముల సంచారం ఎక్కువ ఉంటుందో చెప్పగలరా? ఇప్పుడు కొంత నయమే గానీ పదేండ్ల కింద పాలమూరు ప్రాంతంలో పాముకాటుతో ఎంతమంది ప్రజలు చనిపోయారో తెలుసునా? చంద్రబాబు దొడ్డిదారిన నీళ్లు మళ్లించి బనకచర్ల కడుతుంటే..! మన రేవంత్ రెడ్డి కొలువు కూటం మీదికి వచ్చిన్నాడే కాళేశ్వరం ప్రాజెక్టు మీదికి కాలకూటం వదిలిండు. నెర్రెబాసిన పిల్లర్ పర్రెలకు పుర్రె పెట్టి చూసి ఇగ ఇది పనికిరాని ప్రాజెక్టు అని ప్రకటన చేసిండు. ప్రాజెక్టు మీద కమిషన్ వేసిండు. పరిగెత్తే గోదావరికి నడకనేర్పిన విశిష్టున్ని పిలిచి ప్రాసిక్యూషన్ చేసిండు. మౌన మునిలా.. గంభీరంగా వశిష్ఠ మహాబుషి తీరు కమిషన్ ముందుకు వచ్చిన కేసీఆర్‌ను, ఆయన్ను అనుసరిస్తూ విషణ్ణ వదనంలో నిలబడిన హరీశ్‌రావును చూస్తున్నప్పుడు 8వ తరగతిలో అనుకుంటా మా గోరంట్ల బడి తెలుగు సారు లక్ష్మణాచార్యులు రాగం ఎత్తి చదివి బట్టి పట్టించిన 'విపది ధైర్యమథాభ్యుదయే క్షమా..' భర్తృహరి నీతి శతకంలోని సుభాషితం మదికొచ్చింది. మహాత్ముల ప్రవర్తన ఎలాంటి సమయంలో ఎలా ఉంటుందో చెప్పే సుభాషితం. విపతాలంలో ధైర్యం, అభ్యుదయంలో క్షమాగుణం, జంకు లేకుండా చెప్పవలసిన విషయాన్ని సూటిగా చెప్పగలగటం, రణరంగంలో ఉన్నప్పుడు మొకవోని ఆత్మవిశ్వాసంతో ఉండటం ప్రకృతిసిద్ధ మహాత్ములకే సాధ్యమని సుభాషితం సారాంశం. అన్ని గుణాలున్నందుకే తెలంగాణ జన జాతులకు కేసీఆర్ బాపు అయ్యిండు. జీవితకాల లక్ష్యాన్ని పుష్కరకాలంలో సాధించి నిలబెట్టిండు. గుజరాత్‌లో సర్దార్ సరోవర్ డ్యాం కట్టేటప్పుడు అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ మూడు రాత్రుళ్లు ప్రాజెక్టు దగ్గర పడున్నారట. దీన్నొక అద్భుత క్రతువుగా నేటికీ చెప్పుకుంటారు. అక్కడి మీడియా అయితే ఆ రోజుల్లో మోదీని ఆకాశానికెత్తింది. నిద్ర లేని రాత్రులు లెక్కలేనన్ని గడిపి, గోదావరి నీళ్లను 600 మీటర్లు ఎత్తిపోసి, బీడుబడ్డ భూముల మీదికి నీళ్లు మలిపిన కేసీఆర్ జల సంకల్పాన్ని ఏమని పొగడాలి. ఆయనకు ఎందుకీ నిందలు. తెలంగాణలో కాకుండా మరే ప్రాంతంలో చేసినా వెయ్యేండ్ల కీర్తి పొందేవారు. చెడగొట్టడం ఎంత పని? దీనికి కాలమానం, కొలమానం ఏముంటుంది. కడివెడు తేనెల నీటి చుక వేసినంత సులువు. కానీ పువ్వు పువ్వు నుంచి పుప్పొడి తోడి మకరందాన్ని మధువుగా మలిచే తేనెటీగకే ఆ కష్టం తెలుసు. తెలంగాణ ఉద్యమంలో పాత్రే లేనివాళ్లు.. ఇప్పటికీ 'జై తెలంగాణ' అనని వాళ్లు తెలంగాణ భవిష్యత్తును కూలదోస్తున్నరు. చట్టసభల తీర్మానం లేకుండా ఏకపక్షంగా హోటల్ గదుల్లో చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నరు. పొరుగు రాష్ట్రాలకు నీళ్లను మళ్లిస్తున్నరు. కాసింత చూసీ చూడనట్టు ఉంటే నదు లు దారి మళ్లిపోతున్నయి. ఇంకా మనం ఆదమరిచి ఉంటే సరిహద్దులు చెరిగిపోతయి. సమైక్యవాదం ముందుకొస్తది. తెలంగాణ ప్రజల్లారా ఔర్ ఏక్ ధక్కా ఆసన్నమైనది. మన కోసం.. తడి తప్పిన మన పంట భూముల కోసం.. సజీ వ జలధారల కోసం.. సకల జీవరాశుల గమనం కోసం.. మళ్లీ పిట్ట వాలిన చెట్టు ఆనవాళ్ల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలి.

# పదార్థాలు పాడవకుండా..



వర్షాకాలంలోని తేమ వల్ల ధాన్యం, పప్పు దినుసులపై ఫంగస్, శిలీంధ్రాలు పెరుగుతాయి. కీటకాల దాడి కూడా ఎక్కువ అవుతుంది. ఎంత ఎయిర్‌టైట్ కంటైనర్లలో నిల్వ చేసినా.. కొన్నిసార్లు ఇబ్బంది పడాల్సి వస్తుంది. కాబట్టి.. ధాన్యం, పప్పు ధాన్యాల కంటైనర్లలో కొన్ని బగారా ఆకులు, వేప ఆకులు, లవంగాలు, ఎండిన ఎర్ర మిరపకాయలను ఉంచండి. సహజసిద్ధమైన ఈ పదార్థాలు.. పప్పు ధాన్యాలకు పురుగులు పట్టకుండా కాపాడతాయి. తేమను కూడా శోషించుకుంటాయి. 10-15 రోజులకు ఒకసారైనా.. వాతావరణం పొడిగా ఉన్న సమయంలో పప్పు ధాన్యాలను కొన్ని గంటలపాటు ఆరుబయట ఆరబెట్టండి. తడి వాతావరణం కారణంగా చెక్క అల్మారాలు, ప్లైవుడ్ షెల్ఫ్‌లలో బూజు పెరుగుతుంది. దీన్ని నివారించడానికి ఒక లీటర్ నీటిలో కొద్దిగా వెనిగర్ కలిపి.. ప్యాంట్రీ అల్మారాలను శుభ్రంగా తుడవాలి. పూర్తిగా ఆరబెట్టిన తర్వాత వంట సామగ్రిని సర్దుకోవాలి. ఇక నిత్యం చేరే తేమను నివారించడానికి ప్యాంట్రీ అల్మారాల మూలల్లో యాక్టివేటెడ్ చార్‌కోల్, బేకింగ్ సోడా, వేప ఆకుల పొడిని ఉంచాలి. వర్షాకాలం పూర్తయ్యేదాకా ప్రతి 10-15 రోజులకు ఒకసారి వంటగది షెల్ఫ్‌లను శుభ్రం చేసుకోవాలి.

# ఉపరాష్ట్రపతి రాజీనామా



భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి హఠాత్తుగా రాజీనామా చేయడం దేశ రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నది. 'ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, వైద్యు ల సలహా మేరకు' వైదొలుగుతున్నట్టు ఆయ న తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. అయితే, ఈ వాదనను ఎవరూ విశ్వసించడం లేదు. ఇందుకు అనేక కారణాలు కనిపిస్తున్నా యి. 'దేవుడు మరోలా తలిస్తే తప్ప 2027 ఆగస్టు వరకు పదవీ బాధ్యతలు నిర్వర్తిస్తా'నని ఆయనే స్వయంగా 12 రోజుల క్రితమే చెప్పడం అందులో ప్రధానమైంది. ఆయనకు గుండె సంబంధిత సమస్యలకు చికిత్స జరిగిన మాట వాస్తవమే. కానీ, అది జరిగి చాలా రోజులైంది. దీంతో రాజీనామాకు గల కారణాలపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. ప్రధానిగా నరేంద్ర మోదీ పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇలాంటి పెద్ద కుదుపు ఏదీ రాకపోవడం, ధన్‌ఖడ్ హఠాత్తుగా రాజీనామా చేయడంతో ఎవరికి తోచినట్టుగా వారు పరిపరి విధాలా తమ ఊహాశక్తికి పని చెప్తున్నారు. ఇటు రాజకీయ విశ్లేషకులూ విభిన్నమైన వాదనలు వినిపిస్తున్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలైన మరుసటి రోజే రాజీనామా చేయడం సాధారణ పరిస్థితుల్లో జరిగింది ఎంతమాత్రం కాదనేది అత్యధికుల నిర్ధారణ. రాజస్థాన్‌కు చెందిన ధన్‌ఖడ్.. బెంగాల్ గవర్నర్‌గా అక్కడి దీదీ ప్రభుత్వంతో అనుసరించిన ఘర్షణ వైఖరి కారణంగా వార్తలకెక్కారు. తర్వాత ఎం.వెంకయ్యానాయుడు స్థానంలో ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టా రు. అయితే, భారతదేశ చరిత్రలో విపక్షాలు అవిశ్వాస తీర్మానం సమర్పించిన మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా ధన్‌ఖడ్ చరిత్ర సృష్టించారు. ఆ తీర్మానం వీగిపోయిందనేది వేరే విషయం. ఇక తన పదవీకాలం ఇంకా (ప్రస్తుత సందర్భంలో రెండేండ్లు) మిగిలి ఉండగానే రాజీనామా చేసిన తొలి ఉపరాష్ట్రపతిగా నూ ధన్‌ఖడ్ ప్రత్యేకతను సొంతం చేసుకున్నారు. గతంలోనూ ఉపరాష్ట్రపతులు వీవీ గి రి, ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కేఆర్ నారాయణన్, బి.షెకావత్ రాజీనామాలు చేసినప్పటికీ వారు రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకో లేక రాష్ట్రపతిగా ఎన్నికైన కారణంగానో వైదొలిగారు. కానీ, ధన్‌ఖడ్ విషయంలో అలాంటిదేమీ జరగలేదు. ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రధాని మోదీ స్పందన విస్మయం కలిగిస్తున్నది. ఇదొక సామాన్యమైన విషయం అన్నట్టుగా 'మీకు ఆయురారోగ్యాలు కలగాల'ని ఆకాంక్షించడం ఒకెత్తయితే, 'ఉపరాష్ట్రపతి సహా అనేక పదవులు దేశం ఆయనకు ఇచ్చింద'ని పేర్కొనడం మరొకెత్తు. కాగా, రాజ్యసభ చైర్మన్ హోదాలో ధన్‌ఖడ్ నిర్వహించిన సభావ్యవహారాల సలహా సంఘం సమావేశానికి సభా నాయకుడు జేపీ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రిజిజు గైర్హాజరు కావడం అనుమానాలకు దారితీసింది. దీనిపై కినుక వహించి ధన్‌ఖడ్ తప్పుకొని ఉండవచ్చంటున్నారు. ప్రభుత్వ అభీష్టానికి విరుద్ధంగా జస్టి స్ వర్మ అభిశంసన తీర్మానాన్ని, అదీ విపక్షా ల చొరవతో చేపట్టడం కేంద్రాన్ని ఇరకాటం లో పడేసిన మాట వాస్తవం. ఇటీవల ఆయన అనేక విషయాల్లో ప్రభుత్వ ఆలోచనలతో ప్రమేయం లేకుండా స్వతంత్రించి వ్యవహరిస్తున్నారనడానికి ఇదొక సూచన మాత్రమే. పైగా పలు సందర్భాల్లో ప్రభుత్వ తీరు గురించి ఆయన నేరుగా మాట్లాడిన దాఖలాలున్నాయి. రైతుల ఆందోళన విషయమై ప్రభుత్వం చేతులు ముడుచుకుని కూర్చోవడాన్ని ఆయన ఎత్తిచూపారు. న్యాయవ్యవస్థపై ధన్‌ఖడ్ చేసిన విమర్శలూ ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టివేశాయి. 'ఆరెస్సెస్ న్యాయవాది'గా పేరుపొందిన ధన్‌ఖ డ్ ఆ సంస్థ మూల సిద్ధాంతాల పట్ల అంకితభావం ఉన్న వ్యక్తి కాకపోవడం, ప్రభుత్వం తో అంతకంతకూ ఘర్షణాత్మక వైఖరి అవలంబించడం కారణంగా బీజేపీ ఆయనను వదిలించుకోవడం వైపే మొగ్గు చూపిందని చెప్పవచ్చు. ఉపరాష్ట్రపతి పదవి నుంచి వైదొలుగుతున్న వ్యక్తిని తగిన గౌరవంతో వీడ్కో లు సభను పెట్టడం, సన్మానించడం వంటివేవీ లేకుండానే సాగనంపడం ధన్‌ఖడ్‌కు మోదీ బృందానికి మధ్య ఏర్పడిన అగాధానికి అద్దం పడుతున్నది.

# హిందీ భాషా వివాదం!



హిందీని జాతీయ భాషగా చేస్తే దేశంలో సమైక్యత ఏర్పడుతుందని ఆ భాష సమర్థకులు అంటుంటారు. కానీ, ఇప్పుడు దేశంలో అనైక్యతకు హిందీ కారణమవుతున్నది. భాషపై ఆవేశకావేశాలు రగులుతున్నాయి. మరోసారి దేశంలో హిందీ వ్యతిరేక పవనాలు బలంగా వీస్తున్నట్టు కనిపిస్తున్నది. ఇదేదో తమిళులకు పరిమితమైన సమస్య కాదు. ఇప్పుడిది మహారాష్ట్రలో, పశ్చిమ బెంగాల్‌లో అగ్గి రాజేస్తున్నది. హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని మహారాష్ట్రులు కొంతకాలంగా తిరుగుబాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బద్ధవిరోధులుగా ఉన్న ఠాక్రే సోదరులు భాషా సమస్యపై ఏకతాటిపైకి వచ్చి చేతులు కలుపడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. బీజేపీకి హిందీ పట్ల గల ప్రత్యేక అభిమానం జగమెరిగినదే. దీన్ని భాషా ప్రేమ అనే కన్నా రాజకీయం అనడమే సముచితం. ఒకే దేశం, ఒకే ఎన్నిక తరహాలో ఒకే భాష ఉండాలనేది వారి అభిమతం. ఈ హిందీ భాషాభిమానమే ఆ పార్టీని చాన్నాళ్లు హిందీ ప్రాంతాలకే పరిమితం చేసిందనేది వేరే విషయం. అయితే, ఇటీవలి కాలంలో హిందీని మళ్లీ తెరమీదకు తెచ్చేందుకు బీజేపీ నానా తంటాలు పడుతున్నది. నూతన విద్యా విధానం కింద త్రిభాషా సూత్రం ద్వారా హిందీయేతర ప్రాంతాలపై హిందీని రుద్దేందుకు విద్యానిధుల నిలిపివేతకు సైతం బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వెనుకాడటం లేదు. ఈ అంశంపై తమిళనాడు న్యాయపోరాటం సాగిస్తున్నది. మహారాష్ట్ర వివాదం తర్వాత, తాజాగా పశ్చిమ బెంగాల్ సీఎం మమతాబెనర్జీ హిందీ వ్యతిరేక ఎజెండాతో కేంద్రంపై సమర శంఖం పూరించారు. వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో హిందీపై పోరు రాజకీయ రంగు పులుముకుంది. బెంగాలీ భాషపై జరుగుతున్న దాడికి, హిందీ భాషోన్మాదానికి వ్యతిరేకంగా వంగ భాషా ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ప్రకటించడం ద్వారా ఆమె ఒక రకంగా ఎన్నికల ఎజెండాను ఖరారు చేశారు. ఈ సందర్భంగా 'భాషా ఉగ్రవాదం' అనే మాటను దీదీ ఉపయోగించడం గమనార్హం. హిందీ అనేది ఏకైక జాతీయ లేదా అధికార భాషగా ఉండాలా, వద్దా అనే దాని చుట్టూనే భారతదేశంలో భాషా చర్చ తిరుగుతుంది. రాజ్యాంగ సభలోనూ సుదీర్ఘ చర్చ తర్వాత హిందీపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఇంగ్లిష్‌ను 15 సంవత్సరాల పాటు అనుసంధాన భాషగా కొనసాగించవచ్చనే సర్దుబాటు జరిగింది. ఆ సర్దుబాటునే నిరంతరంగా పొడిగిస్తూ వస్తున్నారు. ఇన్నాళ్లు గడిచిన తర్వాత ఈ కంప్యూటర్-ఇంటర్నెట్ యుగంలో ఇంకా హిందీని పట్టుకుని వేలాడటం అర్థరహితమని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. హిందీయేతరులపై హిందీ భాషను రుద్దడం ఆచరణాత్మకం కూడా కాదు. బహు భాషలు, బహుళ సంస్కృతుల దేశంలో ఒకే భాష ఉండాలనడం.. ఒకే రకం వస్త్రధారణ, ఒకే రకం ఆహార నియమాలు ఉండాలనడం లాంటి వెర్రి ఆలోచనే ఇది కూడా! జాతీయ సమైక్యత కోసం హిందీని ఎంతగా రుద్దాలని చూస్తే అంతగా భాషా అనైక్యత ఏర్పడుతుందనేది అసలు నిజం.

# చెదిరిన అమెరికా కల



నూరు సంవత్సరాలుగా కొనసాగుతున్న 'అమెరికా కల' 21వ శతాబ్దం మొదటి పాతికేండ్లలోనే కరిగిపోతుందని ఎవరూ ఊహించలేదు. 1980లో మొదలైన గ్లోబలైజేషన్ 2010 వరకూసాగిందని అంచనా. ప్రపంచీకరణ నేపథ్యంలో భారతీయుల 'డాలర్ డ్రీమ్స్' అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండో విడత పాలనలో ఇంత వేగంగా ముగిసిపోతాయని ఎవరూ భావించలేదు. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ఇటీవల విడుదల చేసిన ప్రకటన అమెరికా వెళ్లాలనుకుంటున్న విదేశీ పౌరులను నిరుత్సాహపరుస్తోంది. ఈ ఏడాది మే నెల ఒకటిన అమెరికాలో ఒక భారతీయ మహిళ 1,200 డాలర్ల విలువైన వస్తువులను ఒక ప్రఖ్యాత మాల్ నుంచి డబ్బులు చెల్లించకుండా తీసుకుపోయే ప్రయత్నం చేస్తుండగా పట్టుబడిన వీడియో ఈమధ్య వైరలైంది. అమెరికాలో చోరీ, దౌర్జన్యం వంటి నేరాలకు పాల్పడేవారి వీసాలను రద్దు చేస్తామని భారత పర్యాటకులను ఇక్కడి ఎంబసీ ఓ ప్రకటన ద్వారా హెచ్చరించింది. అమెరికా యూనివర్సిటీల్లో ఈ వసంత కాల (ఫాల్) ప్రవేశాల్లో భారత విద్యార్థుల సంఖ్య 70 శాతం తగ్గిపోయిందని వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అమెరికాలో ఇప్పుడు విదేశీయుడెవరైనా వీసా గడువు దాటి బస చేస్తే అరెస్టు, పది సంవత్సరాల పాటు ఆ దేశంలో అడుగుపెట్టకుండా నిషేధం విధిస్తారని తాజా ఉదంతాలు చెబుతున్నాయి. ఐర్లాండ్‌కు చెందిన ఒక ఐటీ నిపుణుడు థామస్ కిందటేడాది అమెరికా వెళ్లి మూడు నెలల గడువు దాటి అదనంగా మూడు రోజులు ఉన్నాడు. దీంతో ప్రత్యేక వీసా గడువు అతిక్రమించి మూడు రోజులు ఎక్కువ ఉన్నాడనే కారణంతో థామస్‌ను నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో విదేశీ పర్యాటకుల వీసా కాలపరిమితి ఉల్లంఘనలను చూసీచూడనట్టు పోవడం ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య దేశాలు అనుసరించే ధోరణి. అలాంటిది స్వేచ్ఛా స్వాతంత్ర్యాల స్వర్గంగా సగర్వంగా చెప్పుకొనే అమెరికా తన గడ్డపై బస చేసే విదేశీ పౌరుల విషయంలో ఇంత కటువుగా వ్యవహరించడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. 'వలసదారుల రాజ్యం'గా పేరొందిన అమెరికాలో గత పదేండ్లుగా విదేశీయుల బసకు సంబంధించిన వీసా, ఇమ్మిగ్రేషన్ నియమ నిబంధనలను కఠినతరం చేయడం, ఏకపక్షంగా అమలు చేసే ప్రక్రియలు కొనసాగుతున్నాయి. 1960ల మధ్యలో అమెరికా తన ఇమ్మిగ్రేషన్ నిబంధనలను సరళతరం చేసినప్పటి నుంచీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలుగు డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు సహా ఇతర రంగాలకు చెందిన జనం పెద్ద సంఖ్యలో అక్కడికి పోవడం పెరుగుతూనే ఉంది. ప్రపంచీకరణ నేపథ్యంలో, ఇంకా వై2కే సమస్యతో తెలుగు ప్రాంతాల వారికి అమెరికాలో ఉపాధి అవకాశాలు అనూహ్య రీతిలో పెరిగాయి. కొత్త శతాబ్దంలో ఏపీ విభజన జరిగిన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల నుంచి యువతీయువకులు అమెరికా పోవడం ఇంకా వేగం పుంజుకుంది. ఈ నేపథ్యంలో ఇటీవల అమెరికా విధానాల్లో వస్తున్న మార్పులు తెలుగు ప్రజానీకానికి ఆందోళన కలిగిస్తున్నాయి. జనాభా లెక్కల వివరాల సేకరణకు సంబంధించిన అమెరికా సెన్సస్ బ్యూరో గణాంకాల ప్రకారం.. అమెరికాలో తెలుగు వారి జనాభా గత మూడు దశాబ్దాల్లో విపరీతంగా పెరిగింది. 20వ శతాబ్దం మధ్య నుంచి ఇప్పటి వరకూ అమెరికాలో నాలుగు తరాల తెలుగు జనం, ఇంకా ఇటీవల వెళ్లిన తెలుగు విద్యార్థుల సంఖ్య అన్ని అంచనాలను మించిపోయింది. తెలుగు వారి జనాభా 2024 జూన్ నాటికి 12.30 లక్షలకు పెరిగిందని, 2016లో ఈ సంఖ్య 3,20,000 మాత్రమేనని సెన్సస్ బ్యూరో వివరాలు వెల్లడిస్తున్నాయి. అమెరికా జనాభాలో భారతదేశం నుంచి వలసొచ్చి స్థిరపడిన వారి సంఖ్య ఇప్పుడు ఒకటిన్నర శాతమని అంచనా. అన్ని దేశాల నుంచి వలసొచ్చిన జనంలో ఇండియా వాటా ఆరు శాతంగా ఉంది. భారతీయులు అమెరికాలో చట్టాల ప్రకారం నడుచుకునే అత్యంత ఆదర్శప్రాయమైన 'వలసవర్గం'గా పేరు సంపాదించారు. ఈ లెక్కన అమెరికా వీసా నియమ నిబంధనల అమలులో వస్తున్న మార్పులు అత్యంత దారుణమనే భావన బలపడుతోంది.

# ఒక ఆశా కిరణం

రాష్ట్రమేదైనా దేశమేదైనా
కాలమేదైనాజి
ప్రతిభ-విద్వత్తులే పరమ ప్రమాణం
అవగాహన సామర్థ్యమే
అందరికీ ఆమోదయోగ్యం
ఏ విషయాన్నీ శోధించని
ఏ సమస్యనూ తర్కించని
ప్రపంచ కాలమాన
పరిస్థితులనుజి
అధ్యయనంలో అర్థం చేసుకోని
ప్రజాపీఠమైన ప్రజాస్వామ్యాన్ని
గౌరవించని
రాజ్యాధికారమే సర్వజన సంక్షేమ పునాది
కానివ్వని
వ్యక్తిత్వ హననాలే నిత్యకృత్యాలై
పతనం పరాకాష్ఠకు చేరుతున్న
వింత విచిత్ర దుర్భర విషమ పరిస్థితుల్లో
సడలని ఆత్మవిశ్వాసం
నీకో వరం
కువిమర్శల సుడిగుండాల్లో
ఊపిర్లు శ్వాసించనీ
కుదిపేస్తున్న సభ్య సమాజ వారసత్వాన్ని
పరిరక్షణలో పరితపిస్తున్న
కాలం కొలిమిలో జ్వలిస్తున్న
ఒక అగ్ని కణం
ఒకానొక వెలుగు రేఖ
మరో చరిత్రకు ఒక
నాంది ప్రస్థావనం



### అనిల్ అంబానీకి ఈడీ బిగ్ షాక్..

# 50 కంపెనీలపై సోదాలు..




రిలయన్స్ అనిల్ అంబానీ కంపెనీలపై ఈడీ దాడులు చేసింది. మనీలాండరింగ్ ఆరోపణలపై అనిల్ కంపెనీలపై కేసులు నమోదయ్యాయి. మరి ఈడీ ప్రాథమిక విచారణలో ఏం తేలింది..? దాడుల్లో బయటపడ్డ ఆధారాలేంటి.? విచారణలో తదుపరి పరిణామాలు రిలయన్స్ గ్రూప్‌పై గణనీయమైన ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అనిల్ అంబానీ గ్రూప్ సంస్థలపై మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ మెరుపు దాడులు చేసింది. ముంబై, ఢిల్లీలలోని 35 ప్రాంతాల్లో, 50కి పైగా సంస్థల్లో దాడులు నిర్వహించింది. 25 మంది వ్యక్తుల ఇళ్లల్లోనూ సోదాలు జరిగాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం సెక్షన్ 17 కింద ఈడీ సోదాలు చేసింది. 2017-2019 మధ్య యస్ బ్యాంక్ నుంచి రూ.3వేల కోట్ల రుణాలు తీసుకుని దారి మళ్లించినట్లు ఈడీ ఆరోపిస్తోంది. సీబీఐ నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌లతో పాటు సెబీ, నేషనల్ హౌసింగ్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ నుంచి అందిన సమాచారం ఆధారంగా దాడులు జరిగాయి. ఈడీ ప్రాథమిక విచారణలో యస్ బ్యాంక్ రుణాల ప్రక్రియలో తీవ్రమైన ఉల్లంఘనలు చోటు చేసుకున్నట్లు తేలింది. ఆర్థికంగా బలహీనమైన సంస్థలకు రుణాలు ఇవ్వడం, సరైన డాక్యుమెంటేషన్ లేకపోవడం, ఒకే చిరునామా, డైరెక్టర్లతో బహుళ సంస్థలు, షెల్ కంపెనీలకు నిధుల మళ్లింపు, లోన్ ఎవర్‌గ్రీనింగ్ వంటి అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. 2018లో 3వేల742కోట్ల రూపాయలు ఉన్న రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ కార్పొరేట్ రుణాలు 2019నాటికి 8వేల 670 కోట్లకు పెరగడం సెబీ దృష్టికి వచ్చింది. ఈ రుణాలకు ముందు యస్ బ్యాంక్ ప్రమోటర్ల ఖాతాలకు నిధులు బదిలీ అయినట్లు ఈడీ అనుమానిస్తోంది, ఇది క్విడ్ ప్రో క్వో ఒప్పందం కింద జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. విచారణలో తదుపరి పరిణామాలు రిలయన్స్ గ్రూప్‌పై గణనీయమైన ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## వర్షాకాలంలో ఏసీని ఏ మోడ్‌లో నడపాలో తెలుసా?

### బిల్లు కూలర్ కంటే తక్కువే..!



వేసవి కాలంలో ఎయిర్ కండిషనర్ కూలింగ్ మోడ్ ఉపయోగిస్తారు. కూలింగ్ మోడ్‌లో %ూజ% కంప్రెసర్ ఆన్‌లో ఉంటుంది. అది మీ గదిని చల్లబరుస్తుంది. ఎయిర్ కండిషనర్ కూలింగ్ మోడ్‌లో గరిష్ట విద్యుత్తు వినియోగిస్తుంది. మరోవైపు, మీరు ఫ్యాన్ మోడ్‌ను.. వర్షాకాలం గరిష్ట స్థాయికి చేరుకుంది. వర్షం కారణంగా ప్రజలు వేడి నుండి కొంత ఉపశమనం పొందారు. కానీ తేమ ప్రజల పరిస్థితిని దయనీయంగా మార్చింది. తేమతో కూడిన వేడిలో ఎయిర్ కండిషనర్ కూలర్ కంటే బాగా పనిచేస్తుంది. కానీ ఎయిర్ కండిషనర్ బిల్లు ప్రజల జేబులపై ఎక్కువ భారాన్ని మోపుతుంది. అందుకే ఎయిర్ కండిషనర్ మోడ్ గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. వర్షాకాలంలో మీరు ఎయిర్ కండిషనర్‌ను నడుపుతుంటే మీ బిల్లు కూలర్ బిల్లుకు సమానంగా ఉంటుంది.

**ఎయిర్ కండిషనర్‌లో మూడు మోడ్‌లు:**

వేసవికాలంలో ఎయిర్ కండిషనర్లను ఎక్కువగా ఉపయోగిస్తారు. అందుకే కంపెనీలు ఎయిర్ కండిషనర్లలో మూడు మోడ్‌లను అందిస్తాయి. మొదటి మోడ్ చల్లగా ఉంటుంది. రెండవది పొడిగా ఉంటుంది. మూడవది ఫ్యాన్. ఇప్పుడు వర్షాకాలంలో ఈ మోడ్‌లలో ఏది ఉపయోగించాలి అనే ప్రశ్న తలెత్తుతుంది? దాని గురించి తెలుసుకుందాం.

**వర్షంలో ఈ మోడ్‌లో ACని నడపండి:**

వేసవితో పోలిస్తే, వర్షాకాలంలో సూర్యుడు తక్కువగా కనిపిస్తుంటాడు. అందుకే పెద్దగా వేడి ఉండదు. దీని కారణంగా ఉష్ణోగ్రత చాలా తక్కువగా ఉంటుంది. కానీ వర్షాకాలంలో తేమ ఎక్కువగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో మీరు తేమను తగ్గించాలనుకుంటే మీరు ఎయిర్ కండిషనర్‌ను డ్రై మోడ్‌లో నడపాలి. ఇది మీ విద్యుత్ బిల్లును కూడా తగ్గిస్తుంది. మీరు తేమ నుండి ఉపశమనం కూడా పొందుతారు.

**కూలింగ్, ఫ్యాన్ మోడ్‌ను ఎప్పుడు ఉపయోగించాలి?**

వేసవి కాలంలో ఎయిర్ కండిషనర్ కూలింగ్ మోడ్ ఉపయోగిస్తారు. కూలింగ్ మోడ్‌లో %ూజ% కంప్రెసర్ ఆన్‌లో ఉంటుంది. అది మీ గదిని చల్లబరుస్తుంది. ఎయిర్ కండిషనర్ కూలింగ్ మోడ్‌లో గరిష్ట విద్యుత్తు వినియోగిస్తుంది. మరోవైపు, మీరు ఫ్యాన్ మోడ్‌ను మాత్రమే ఉపయోగిస్తే, అతి తక్కువ విద్యుత్తు వినియోగం అవుతుంది. శీతాకాలం, వర్షం, వేసవి అనే మూడు సీజన్లలో ఫ్యాన్ మోడ్‌ను ఉపయోగించవచ్చు.

### యాపిల్ యూజర్లకు బిగ్ అలెర్ట్..

## అక్కడ ఐఫోన్లు బ్యాన్.? బిగ్ అప్‌డేట్ ఇదిగో



చైనాకు చెందిన డిస్‌ప్లే తయారీ సంస్థ టెక్నాలజీపై అమెరికాలో నిషేధం విధించబోతోందన్న వార్తలు ఇటీవల వైరల్ అయ్యాయి. డిస్‌ప్లే దిగ్గజం శాంసంగ్ చేసిన బలమైన ఆరోపణల నేపథ్యంలో అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ఇచ్చిన ప్రాథమిక తీర్పుతో ఈ ప్రచారానికి మరింత ఊపొచ్చింది. దీంతో ఈ వివాదంపై చివరకు యాపిల్ స్వయంగా స్పందించాల్సి వచ్చింది. కంపెనీ 2021 నుంచి యాపిల్‌కు ప్యానెల్స్‌ను సరఫరా చేస్తోంది. అయితే, ఈ డిస్‌ప్లేలు శాంసంగ్‌కు చెందిన స్వంత టెక్నాలజీని అనధికారంగా ఉపయోగించారని ఆరోపిస్తూ శాంసంగ్, కి ఫిర్యాదు చేసింది. ప్రాథమికంగా శాంసంగ్ వాదనకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. శాంసంగ్‌కు చెందిన గోప్యమైన టెక్నాలజీతో తయారు చేసిన ప్యానెల్స్‌ను తన అనుబంధ సంస్థల ద్వారా అమెరికాలో విక్రయించేందుకు యత్నించిందని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో తయారుచేసిన స్క్రీన్లను అమెరికాకు ఎగుమతి చేయకూడదని, ఇప్పటికే స్టాక్‌గా ఉన్న ప్యానెల్స్‌ను కూడా విక్రయించరాదని స్పష్టం చేసింది. తుది తీర్పు మాత్రం ఇంకా వెలువడాల్సి ఉంది.

**యాపిల్ క్లారిటీ: మా ఉత్పత్తులకు సంబంధం లేదు**

వివాదం మధ్య యాపిల్‌కు కూడా పలు ఆరోపణలు రావడంతో కంపెనీ అధికారికంగా స్పందించింది. "ఈ కేసులో యాపిల్ పార్టీకాదు. మా ఉత్పత్తులపై ఈ తీర్పు ఎలాంటి ప్రభావాన్ని చూపదు" అని యాపిల్ స్పష్టం చేసింది. ఈ వివాదానికి సంబంధించి ప్రస్తుతం %ుజ% ఇచ్చింది ప్రాథమిక తీర్పు మాత్రమే. తుది నిర్ణయం ఈ ఏడాది చివర్లో వచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత 60 రోజులలోపుగా అమెరికా అధ్యక్షుడు ఆ తీర్పును ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు.

**iPhone 15, 16, 17పై ప్రభావం ఉంటుందా?**

BOEతో పాటు యాపిల్‌కు డిస్‌ప్లేలు సరఫరా చేసే ఇతర కంపెనీలు శాంసంగ్, ఎల్జీ, టోషిబా ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ఐఫోన్ 15, 16 మోడళ్లలో ఈ మూడు కంపెనీల డిస్‌ప్లేలు వినియోగించబడ్డాయి. రాబోయే 17లో కూడా ప్యానెల్స్ ఉపయోగించే అవకాశం ఉన్నప్పటికీ, నిషేధానికి గురైన టెక్నాలజీ ఆధారంగా తయారైన ప్యానెల్స్‌ను యాపిల్ గ్లోబల్ మార్కెట్‌కు సరఫరా చేయదని తెలుస్తోంది. యాపిల్, నుంచి ఎల్టీపీఓ ప్యానెల్స్‌ను ముఖ్యంగా చైనా వెర్షన్ ఐఫోన్లకు మాత్రమే వినియోగించాలన్న వ్యూహంతో ముందుకెళ్తోంది. ఇవి ప్రపంచవ్యాప్తంగా అమ్మే ఐఫోన్లలో వినియోగించే స్క్రీన్లతో పోలిస్తే నాణ్యతలో తక్కువగా ఉండవచ్చన్న అభిప్రాయమూ వినిపిస్తోంది.

# ఈపీఎఫ్‌లో కీలక మార్పు.. మీ పీఎఫ్‌లో డబ్బులు లేకపోయినా నామినీకి రూ.50,000




ఉద్యోగి డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ స్కీమ్ కింద నడుస్తుంది. వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగులకు ఉద్యోగంలో ఉన్నప్పుడు ఊహించని మరణం సంభవించినప్పుడు వారికి బీమా రక్షణ కల్పించడం దీని ఉద్దేశ్యం. ఈ పథకంలో ఉద్యోగి తన జేబు నుండి.. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (%ఙూఖీూ%) ఉద్యోగుల డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ పథకంలో ప్రధాన మార్పులు చేసింది. లక్షలాది మంది ఉద్యోగులు, వారి కుటుంబాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి ఇప్పుడు ఎటువంటి కఠినమైన షరతులు ఉండవు. ఉద్యోగంలో ఉన్నప్పుడు ఏదో ఒక కారణం వల్ల సంపాదిస్తున్న సభ్యులు మరణించిన కుటుంబాలకు ఇది ప్రత్యేకంగా ఉపశమనం కలిగిస్తుంది. ఒక ఉద్యోగి తన ఉద్యోగంలో ఉన్నప్పుడు మరణిస్తే, ఆ ఉద్యోగి పీఎఫ్ ఖాతాలో అంత మొత్తం లేకపోయినా, అతని కుటుంబానికి కనీసం రూ.50,000 బీమా ప్రయోజనం ఖచ్చితంగా లభిస్తుందని కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. గతంలో ఖాతాలో కనీసం రూ.50,000 జమ చేయడం తప్పనిసరి. అప్పుడే బీమా ప్రయోజనం అందుబాటులో ఉండేది. ఇప్పుడు ఈ షరతు తొలగించింది. నిబంధనలలో మరో ప్రధాన మార్పు ఏమిటంటే, ఒక ఉద్యోగి రెండు ఉద్యోగాల మధ్య గరిష్టంగా 60 రోజుల విరామం ఉంటే, అది ఉద్యోగంలో అంతరాయంగా పరిగణించరు. అంటే 60 రోజుల వరకు అంతరం 12 నెలల నిరంతర సేవను లెక్కించడంలో ఎటువంటి ప్రభావాన్ని చూపదు. ఇది వేర్వేరు కంపెనీలలో పనిచేసిన కానీ మధ్యలో స్వల్ప విరామం ఉన్న ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుస్తుంది.

**మరణం తరువాత కూడా 6 నెలల పాటు ప్రయోజనాలు:**


కొత్త నిబంధనల ప్రకారం.. ఒక ఉద్యోగి తన చివరి జీతం అందుకున్న 6 నెలల్లోపు మరణిస్తే, అతని నామినీకి కూడా పథకం బీమా ప్రయోజనం లభిస్తుంది. అంటే జీతం నుండి తగ్గించబడిన 6 నెలల్లోపు మరణం సంభవించినప్పటికీ నామినీకి బీమా ప్రయోజనం లభిస్తుంది.

**EDLI పథకం అంటే ఏమిటి?**

ఉద్యోగి డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ స్కీమ్ కింద నడుస్తుంది. వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగులకు ఉద్యోగంలో ఉన్నప్పుడు ఊహించని మరణం సంభవించినప్పుడు వారికి బీమా రక్షణ కల్పించడం దీని ఉద్దేశ్యం. ఈ పథకంలో ఉద్యోగి తన జేబు నుండి ఎటువంటి సహకారం అందించాల్సిన అవసరం లేదు. మరణిస్తే, చట్టపరమైన వారసుడికి ఏకమొత్తం లభిస్తుంది. ఈ పథకం కింద రూ.2.5 లక్షల నుండి రూ.7 లక్షల వరకు బీమా కవరేజీ ఉంటుంది.

# ఆన్‌లైన్ షాపింగ్‌కు క్రెడిట్ కార్డు వాడుతున్నారా? జాగ్రత్త.. ఇవి తెలుసుకోండి!














మీ ఖాతాపై నిఘా ఉంచండి: మీ ఖాతాపై నిఘా ఉంచండి. అలాగే క్రమమైన వ్యవధిలో దాన్ని తనిఖీ చేస్తూ ఉండండి. దీంతో ఏదైనా అక్రమ లావాదేవీలు జరిగితే దానికి సంబంధించిన సమాచారం తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోగలుగుతారు. ఖాతాకు.. ప్రస్తుతం సైబర్ నేరాల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ప్రతిరోజూ ఒకరిని డిజిటల్‌గా అరెస్టు చేసి, ఒకరి వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం, అతని ఖాతా నుండి డబ్బు విత్‌డ్రా చేయడం వంటి కేసులు ప్రతిరోజూ వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం. ఒక చిన్న పొరపాటు మీకు చాలా నష్టాన్ని కలిగిస్తుంది. మీరు కష్టపడి సంపాదించిన డబ్బు సైబర్ నేరస్థులకు చేరుతుంది. ఈ రోజు మనం క్రెడిట్ కార్డ్‌తో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేటప్పుడు చాలా విషయాలు తెలుసుకోవాలి.

1 / 6

నమ్మకమైన సైట్ల నుండి మాత్రమే షాపింగ్ చేయండి: ఎల్లప్పుడూ విశ్వసనీయ సైట్ల నుండి మాత్రమే షాపింగ్ చేయాలని గుర్తించుకోండి. ఈరోజుల్లో సైబర్ మోసగాళ్లు కూడా ఇలాంటి పేర్లతో ఉన్న సైట్ల ద్వారా ప్రజలను మభ్యపెడుతున్నారు. అటువంటి పరిస్థితిలో మీరు నిజమైన వెబ్‌సైట్ నుండి షాపింగ్ చేస్తున్నారని ఎల్లప్పుడూ నిర్ధారించుకోండి.

2 / 6

మీరు మొదటిసారిగా వెబ్‌సైట్ నుండి షాపింగ్ చేస్తుంటే, ఖచ్చితంగా దాని గురించి పరిశోధన చేయండి. ఇంటర్నెట్‌కి వెళ్లి దాని రివ్యూలను చదవండి. ఏదైనా వెబ్‌సైట్ చాలా ప్రతికూల సమీక్షలను పొందినట్లయితే, దాని నుండి షాపింగ్ చేయకుండా ఉండండి. ఇలా చేయడం ద్వారా మీరు సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా కాపాడుకుంటారు.

3 / 6

అనేక ఆన్‌లైన్ రిటైలర్లు రెండు-కారకాల ప్రమాణీకరణను అందిస్తారు. ఇది చాలా ముఖ్యమైనది. పాస్‌వర్డ్ కాకుండా, మీ ఖాతాను సురక్షితంగా ఉంచుకోవడానికి మీరు మరొక మార్గాన్ని పొందుతారు. అటువంటి పరిస్థితిలో మీ పాస్‌వర్డ్ ఎవరికైనా తెలిసినప్పటికీ, సందేశం లేదా మెయిల్‌లో వచ్చిన ధృవీకరణ కోడ్ లేకుండా వారు మీ ఖాతాను యాక్సెస్ చేయలేరు.

4 / 6

వర్చువల్ లేదా డిస్పోజబుల్ క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగించండి: అనేక ఆర్థిక సంస్థలు వర్చువల్ లేదా పునర్వినియోగపరచలేని క్రెడిట్ కార్డులను అందిస్తాయి. ఇవి మీ క్రెడిట్ కార్డ్ ఖాతాకు లింక్ చేయబడిన తాత్కాలిక కార్డ్ నంబర్‌లు, అయితే లావాదేవీ తర్వాత గడువు ముగుస్తుంది. అటువంటి పరిస్థితిలో ఏ మోసగాడు మీ నిజమైన ఖాతాను యాక్సెస్ చేయలేరు.

5 / 6

మీ ఖాతాపై నిఘా ఉంచండి: మీ ఖాతాపై నిఘా ఉంచండి. అలాగే క్రమమైన వ్యవధిలో దాన్ని తనిఖీ చేస్తూ ఉండండి. దీంతో ఏదైనా అక్రమ లావాదేవీలు జరిగితే దానికి సంబంధించిన సమాచారం తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోగలుగుతారు. ఖాతాకు సంబంధించిన ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాల గురించి వెంటనే బ్యాంక్‌కి తెలియజేయండి.

# ఈ పంట వేస్తే రైతులకు కాసుల పంటే తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు



తక్కువ పెట్టుబడి.. ఎక్కువ ఆదాయం. అందుకే ఇప్పుడు రైతుల చూపు శ్రీగంధం పెంపకంపై పడింది. ఆయుర్వేదంలో విలువైన ఈ మొక్క సాగు చేయాలనుకుంటే తెలంగాణ అటవీశాఖ చక్కటి అవకాశం కల్పిస్తోంది. శిక్షణ కార్యక్రమాల నుంచి నాణ్యమైన మొక్కల వరకూ అందుబాటులోకి తెస్తోంది. 30 ఏళ్లకు ఎకరానికి 6 టన్నుల దిగుబడి వస్తుంది. శ్రీగంధం మొక్కలు పెంచితే అత్యధిక లాభాలు పొందవచ్చని జీవవైవిధ్య శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తెలంగాణలో శ్రీగంధం మొక్కలు పెంచే రైతులు, ఆసక్తి ఉన్నవారికి తెలంగాణ అటవీ శాఖ అధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించి.. సాగు పద్ధతులు, మార్కెటింగ్, ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తుంది ప్రభుత్వం. ఇటీవలి కాలంలో తెలుగు రాష్ట్రాల్లో శ్రీగంధం సాగు వైపు రైతులు మొగ్గు చూపుతున్నట్లు తాజా డేటా ద్వారా తెలుస్తోంది. ఆయుర్వేదంలో ఉపయోగించే ఔషధాలలో శ్రీగంధం ఒకటి. శ్రీ గంధంలో ఎన్నో ఔషధ గుణాలు దాగి ఉండటం వల్ల ఈ మొక్కకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ మొక్కను సౌందర్య ఉత్పత్తులు, అగరబత్తులు, వివిధ రకాల పర్ఫ్యూమ్‌లలో ఎంత విరివిగా ఉపయోగిస్తారు. మంచి ఆదాయ వనరుగా మారడంతో రైతులు శ్రీగంధం సాగుకు మొగ్గు చూపుతున్నారు. శ్రీగంధం సాగు చేపట్టే రైతులు ముందుగా కొన్ని ముఖ్యమైన విషయాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. శ్రీ గంధం మొక్కలు నాటడానికి సారవంతమైన సేంద్రియ పదార్థాలు కలిగినటువంటి అన్ని నేలలు ఎంతో అనుకూలమని చెప్పవచ్చు. నీరు నిలువని ఒండ్రు నేలలు, ఇసుక నేలల్లో కూడా ఈ మొక్కలు పెంచవచ్చు. మురుగునీరు పారుదల తప్పనిసరిగా ఉండాలి. అనుకూలతలు కలిగిన నేలల్లో శ్రీగంధం సాగు చేయడం వల్ల మంచి లాభాలు గడించవచ్చు.

శ్రీగంధం చెట్టు వేడి, గాలిలో తేమ కలిగిన వాతావరణంలో, వర్షపాతం కలిగిన ప్రాంతాలలో పెరుగుతుంది. బిందు సేద్యంతో సాగు అనుకూలంగా ఉంటుంది. శ్రీగంధం చెట్టు 30 సంవత్సరాలకు 25 కిలోల వరకు చేవ ఇస్తుంది. ఎకరానికి 250 చెట్లు నాటుకుంటే ఇంచుమించు 6 వేల కిలోలకు పైగా దిగుబడి వచ్చేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం మార్కెట్లో కిలో శ్రీగంధం నాణ్యతను బట్టి 8వేల వరకు పలుకుతుంది. దీర్ఘకాలంలో మంచి రాబడినిచ్చే పంట కావటం, పెట్టుబడి తక్కువగా ఉండటంతో రైతులు శ్రీగంధం సాగుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈనేపథ్యంలోనే శ్రీగంధం సాగుకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకం అందిస్తోంది. రాష్ట్ర అటవీ శాఖ పరిశోధనా విభాగం , ఫారెస్ట్ రిసెర్చ్ సెంటర్ సిద్దిపేట జిల్లా ములుగులో అభివృద్ధి చేసిన శ్రీగంధం మొక్కల అందిస్తుంది. నాణ్యమైన శ్రీగంధం మొక్కలను విక్రయానికి అందుబాటులోకి తీసుకువచ్చింది. ఒక్కొక్క మొక్కను రూ.25 చెల్లించి, కావల్సిన మొక్కలను తీసుకోవాలని కోరుతోంది ఫారెస్ట్ రిసెర్చ్ విభాగం. రైతులు, ఉద్యానవన ఔత్సాహికులు, ఇతర పర్యావరణ ప్రేమికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలంగాన అటవీ శాఖ పరిశోధనా విభాగం కోరుతోంది. మరిన్ని వివరాల కోసం స్టేట్ సిల్వికల్చరిస్ట్, హైదరాబాద్ వారిని సంప్రదించాలని సూచిస్తున్నారు. ఆసక్తి కలిగిన రైతులు.. 85007-71349, 97034-33429, 94408-15592 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

# కేవలం రూ.54వేలకే 130కిమీ రేంజ్ ఇచ్చే ఎలక్ట్రిక్ స్కూటర్.. డ్రైవింగ్ లైసెన్స్ అవసరం లేదు!

బ్యాటరీని బట్టి ఛార్జింగ్ సమయం మారుతుంది. లిథియం-అయాన్ బ్యాటరీలు ఛార్జ్ కావడానికి దాదాపు 4 గంటలు పడుతుంది. అదే జెల్ బ్యాటరీలు ఛార్జ్ కావడానికి 8 నుండి 12 గంటలు పడుతుంది. బ్యాటరీలలో ఆరు ఆప్షన్స్ ఉన్నాయి. ఇందులో బ్రేకింగ్ సిస్టమ్.. జలియో ఇ మొబిలిటీ తన లో స్పీడ్ ఎలక్ట్రిక్ స్కూటర్ గ్రేసీ ప్లస్ అప్‌డేట్ చేసిన వెర్షన్‌ను విడుదల చేసింది. ప్రత్యేకత ఏమిటంటే దీనిలో ఉపయోగించే మోటారు పూర్తిగా ఛార్జ్ చేసినట్లయితే 1.8 యూనిట్ల విద్యుత్తును మాత్రమే వినియోగిస్తుందని కంపెనీ చెబుతోంది. కంపెనీ వివరాల ప్రకారం.. భారతీయ రోడ్లపై సులభంగా నడపగలిగేలా దీని గ్రౌండ్ క్లియరెన్స్ 180 మిమీకి పెంచింది. దీని బరువు 88 కిలోలు. అలాగే ఇది 150 కిలోల వరకు భారాన్ని మోయగలదు. అందువల్ల, డెలివరీ ఏజెంట్లు, ఆఫీసులకు వెళ్లేవారు, విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది. కొత్త గ్రేసీం ఇప్పుడు ఆరు బ్యాటరీ ఎంపికలతో వస్తుంది. వాటిలో లిథియం-అయాన్, జెల్ బ్యాటరీ ఎంపికలు రెండూ ఉన్నాయి. దీని టాప్ మోడల్స్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 130 కి.మీ వరకు మైలేజీ ఇస్తుంది. ఇది 60/72%ఎ దీూణజ% మోటార్‌తో పనిచేస్తుంది. ఇవి ప్రత్యేకంగా ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన వారి కోసం రూపొందించారు. ఈ స్కూటర్ గరిష్ట వేగం గంటకు 25 కి.మీ. అందుకే ఇది తక్కువ-వేగం విభాగంలోకి వస్తుంది. చాలా భారతీయ రాష్ట్రాలలో దీన్ని నడపడానికి డ్రైవింగ్ లైసెన్స్ అవసరం లేదు. ఈ మోటార్‌కు పూర్తిగా ఛార్జ్ చేయడానికి కేవలం 1.8 యూనిట్ల విద్యుత్ మాత్రమే అవసరం అవుతుంది.




**పార్కింగ్ గేర్, కీలెస్ స్టార్ట్:**

ఇందులో గ్రేసీంలో డిజిటల్ డిస్‌ప్లే, కీలెస్ స్టార్ట్, యాంటీ-థెఫ్ట్ అలారం, ఛార్జింగ్ పోర్ట్, పార్కింగ్ గేర్, పిలియన్ కోసం ఫుట్‌రెస్ట్ ఉన్నాయి. ఇది తెలుపు, బూడిద, నలుపు, నీలం అనే నాలుగు రంగులలో వస్తుంది. ఈ అప్‌డేట్‌లు స్కూటర్ పాత్రలో పెద్ద మార్పును తీసుకురాలేదు. కానీ వినియోగదారుల అభిప్రాయాలు, వాస్తవ అవసరాలకు అనుగుణంగా కంపెనీ దానిని మెరుగుపరిచిందని చెబుతోంది. ఈ ఉత్పత్తిపై కంపెనీ మంచి సర్వీస్ వారంటీని కూడా అందిస్తుంది. వాహనంపై రెండు సంవత్సరాల వారంటీ, లిథియం-అయాన్ బ్యాటరీపై మూడు సంవత్సరాల వారంటీ, జెల్ బ్యాటరీపై ఒక సంవత్సరం వారంటీ అందిస్తుంది. బ్యాటరీని బట్టి ఛార్జింగ్ సమయం మారుతుంది. లిథియం-అయాన్ బ్యాటరీలు ఛార్జ్ కావడానికి దాదాపు 4 గంటలు పడుతుంది. అదే జెల్ బ్యాటరీలు ఛార్జ్ కావడానికి 8 నుండి 12 గంటలు పడుతుంది. బ్యాటరీలలో ఆరు ఆప్షన్స్ ఉన్నాయి. ఇందులో బ్రేకింగ్ సిస్టమ్ కూడా మెరుగుపడేలా రూపొందించింది. ముందు భాగంలో డ్రమ్ బ్రేక్‌లు, వెనుక భాగంలో డిస్క్ బ్రేక్‌లు అందించింది. అలాగే మరింత సౌకర్యం కోసం హైడ్రాలిక్ షాక్ అబ్జార్బర్‌లను ఇన్‌స్టాల్ చేశారు. దీని ధర కేవలం రూ.58,000 నుండి ప్రారంభమవుతుంది.